# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02   సంచిక : 31,   ఎడిటర్: మార్పు సాయి కుమార్   పేజీలు : 08,   వెల రూ. 5రూ/   శుక్రవారం - 30- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



## భారత్‌లో 24 కోట్లకు పైగా ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారు



- సౌదీ అరేబియాలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఎంపీ ఒవైసీ
- భారత్‌లో 24 కోట్ల మంది ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారని స్పష్టం
- ఉగ్రవాద సంస్థలకు పాక్ అండదండలు, దక్షిణాసియాలో అస్థిరతకు కారణం

## బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ కీలక వ్యాఖ్యలు

- బంగ్లాదేశ్ లో ఊపందుకున్న ఎన్నికల డిమాండ్లు




- ఈ ఏడాది డిసెంబర్ నుంచి 2026 జూన్ మధ్య ఎన్నికలు జరగవచ్చన్న యూనస్
- కొన్ని సంస్కరణలు పూర్తయ్యాకే ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని వెల్లడి

## పీఓకేను గురుదక్షిణగా ఇవ్వండి

ఆర్మీ చీఫ్‌ను కోరిన జగద్గురు రాంభద్రాచార్య



ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది చిత్రకూట్ ఆశ్రమ సందర్శన



## చంద్రబాబుకు అన్ని విధాలా విజయం చేకూరాలి

- టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నిక
- అభినందనలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్
- చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి వరం అని కితాబు

## మాస్ జాతర మహానాడు అదిరిపోయింది




"తిరుమల తొలి గడప.. దేవుని కడప

పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది

# ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

- ★ రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం
- ★ అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు
- ★ వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది
- ★ 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి
- ★ వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు
- ★ ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం



కడప: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ... కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు. " అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే

మిగతా.. 2లో



## ఏపీలో ఆదివారం కూడా రేషన్ షాపులు ఓపెన్

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ
- ప్రజల ఇబ్బందులు, బియ్యం స్మగ్లింగ్ నివారణకే ఈ నిర్ణయమన్న మంత్రి నాదెండ్ల
- పనులు మానుకుని రేషన్ వ్యాన్ల కోసం ఎదురుచూసే విధానానికి స్వస్తి
- ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లోనూ రేషన్ షాపులు తెరిచే ఉంటాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ సరుకుల పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అనుకూలంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారానే నిత్యావసర వస్తువులను పంపిణీ చేయనున్న తరుణంలో, లబ్ధిదారుల మిగతా.. 2లో

# గిగ్ వర్కర్ల హక్కులకు కాంగ్రెస్ పెద్దపీట

- గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, న్యాయమైన ఒప్పందాలకు ఆర్డినెన్స్ హామీ
- రాజస్థాన్, కర్ణాటక బాటలో తెలంగాణ కూడా నడుస్తుందన్న రాహుల్
- ప్రతి రాష్ట్రంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టీకరణ



ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గిగ్ వర్కర్ల (ఆన్‌లైన్ వేదికల ద్వారా పనిచేసేవారు) హక్కులు, సంక్షేమంపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా గిగ్ కార్మికులు తనతో పంచుకున్న ఆవేదనను ఆయన గుర్తుచేసుకున్నారు. "మాకు రేటింగ్ కాదు, హక్కులు కావాలి. మేము మనుషులమే కానీ, బానిసలం కాదు" అని వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తన మదిలో బలంగా నాటుకుపోయాయని రాహుల్ గాంధీ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల హక్కులు, మిగతా.. 2లో

# తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం

- పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం: మోదీ
- తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి 'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చాం
- ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడింది
- సిక్కిం 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వర్చువల్‌గా ప్రధాని ప్రసంగం




ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడిని మానవత్వంపై జరిగిన ఘోరమైన దాడిగా అభివర్ణించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ దాడిలో తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి 'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను మిగతా.. 2లో

# బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్.. కవిత

- లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపమా?
- జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే వ్యతిరేకించా
- కడుపులో బిడ్డను పెట్టుకుని ఉద్యమంలో పనిచేశా
- భారాస ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్: భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయిందని ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని ఆరోపించారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.

లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపమా?

"కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే నేతలెవరూ స్పందించకపోతే ఎలా? నాకు నీతులు చెబుతూ కోవర్టులు ఉన్నారంటున్నారు. నా మీద పడి ఏడిస్తే ఎలా? ఇంటి ఆడబిడ్డ గురించి

మిగతా.. 2లో



## ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదు

- కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు
- బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం
- తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తాది
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం వ్యాఖ్యలపై స్పందించిన ఈటల..!




## రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు

- పీఓకే ప్రజలు మనవారే, భారత్‌తో బలమైన బంధాలున్నాయన్న రాజ్‌నాథ్ సింగ్
- పీఓకే త్వరలోనే రాజకీయంగా భారత్‌లో ఏకమవుతుందని ధీమా వ్యక్తం చేసిన రక్షణ మంత్రి
- "ఆపరేషన్ సిందూర్"తో మన దేశీయ వ్యవస్థల శక్తి ప్రపంచానికి తెలిసిందన్న వ్యాఖ్య
- దేశ రక్షణకు "మేకిన్ ఇండియా" కీలకమని రుజువైందని వెల్లడి

ఢిల్లీ: భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతట అదే తిరిగి వస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. "గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మిగతా.. 2లో

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శుక్రవారం - 30 - మే - 2025

# ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదు

హైదరాబాద్: ఇవాళ ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. బీజేపీ ప్రజాస్వామిక పార్టీ, స్ట్రైట్ ఫైట్ తప్పా స్ట్రీట్ ఫైట్ ఉండదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయం చేయదని వెల్లడించారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలలోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బీజేపీ పార్లమెంట్ సభ్యుడిగా వెళ్తానని, గతంలో మంత్రిగా బాధ్యతగల వ్యక్తిగా విచారణకు వెళ్తానన్నారు. న్యాయం, చట్టాన్ని గౌరవించే పార్టీ బీజేపీ అని పునరుద్ఘాటించారు.

### బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక సారథి

# మహమ్మద్ యూనస్ కీలక వ్యాఖ్యలు

బంగ్లాదేశ్: రాజకీయంగా అస్థిరత నెలకొన్న బంగ్లాదేశ్‌లో ఎన్నికల నిర్వహణ డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో దేశ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలో ఈ ఏడాది డిసెంబర్ నుంచి 2026 జూన్ మధ్య కాలంలో ఎన్నికలు జరగవచ్చని ఆయన తెలిపారు. జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. "కొన్ని సంస్కరణలు చేపడుతున్నామని, అవి పూర్తయిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని" యూనస్ చెప్పారు. గత ఏడాది రిజర్వేషన్ల అంశంపై విద్యార్థులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారడంతో వందలాది మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో అప్పటి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో ఆమె దేశం విడిచి, ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. షేక్ హసీనా రాజీనామాతో బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది.

# చంద్రబాబుకు అన్ని విధాలా విజయం చేకూరాలి

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడి అపారమైన అనుభవ సంపత్తి, దూరదృష్టితో కూడిన నాయకత్వం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని పవన్ ప్రశంసించారు. ఈ మేరకు ఆయన ఈరోజు ఎక్స్ వేదికగా స్పందించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ఆశయాలతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు గారి ప్రగతిశీల నాయకత్వంలో నాలుగు దశాబ్దాలుగా అప్రతిహతంగా ప్రజాక్షేత్రంలో నిలిచిందని పవన్ కల్యాణ్ కొనియాడారు. 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిన అనంతరం జరుగుతున్న ఈ తొలి మహానాడు వేదికగా, చంద్రబాబు నాయుడు 12వ సారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడి గత పాలనను పవన్ గుర్తుచేసుకున్నారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను 'సైబరాబాద్'గా తీర్చిదిద్ది, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. మైక్రోసాఫ్ట్, ఐబీఎం, డెల్ వంటి ప్రపంచ ప్రసిద్ధ ఐటీ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1999లోనే 'ఆంధ్రప్రదేశ్ విజన్ 2020' దార్శనిక పత్రాన్ని రూపొందించి, ఆర్థిక సంస్కరణలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధికి బాటలు వేశారు" అని పవన్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడికి ప్రజాసేవ పట్ల ఉన్న అచంచలమైన నిబద్ధత, ఆయన అనుభవ సంపద ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తాయని పవన్ అన్నారు. దేశాభివృద్ధికి చంద్రబాబు మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, నూతన బాధ్యతల్లో ఆయనకు అన్ని విధాలా విజయం చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ శుభ తరుణంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### 2025-26 ఆర్థిక సంవత్సరంలో

# భారతదేశ జీడీపీ వృద్ధి 6.5 శాతం

ఢిల్లీ: భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి.. ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇక మన ముందు ఉన్న లక్ష్యం జర్మనీని అధిగమించడమే. ఈ తరుణంలో 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉంటుందనే విషయాన్ని'2024-2025 వార్షిక నివేదిక'లో వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. అంతే కాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థ.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని.. తద్వారా స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుందని నివేదికలో వెల్లడించింది. మార్కెట్ అస్థిరతలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య విచ్ఛిన్నం, సరఫరా గొలుసుల అంతరాయాలు, వాతావరణ ప్రేరిత అనిశ్చితులు మొదలైనవన్నీ ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. అయితే ఆర్థిక ఏకీకరణ మార్గంలో ప్రభుత్వం నిరంతరం మూలధనంపై దృష్టి పెట్టడం, వినియోగదారులు - వ్యాపార ఆశావాదాన్ని బలోపేతం చేయడం, బలమైన స్థూల ఆర్థిక ప్రాథమిక అంశాలన్నీ సజావుగా ముందుకు సాగితే.. 2025-26లో భారత ఆర్థిక వ్యవస్థ దృక్పథం ఆశాజనకంగానే ఉందని స్పష్టం చేసింది. 2025-26లో వ్యవసాయ రంగానికి అవకాశాలు అనుకూలంగా కనిపిస్తున్నాయి. దీనికి కారణం నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ఎక్కువగా ఉండటం మాత్రమే కాకుండా.. ఉత్పాదకతను పెంచే ప్రభుత్వ విధానాలు కూడా అని ఆర్‌బీఐ పేర్కొంది. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి వివిధ కొత్త చొరవలను ప్రకటించారని కూడా వెల్లడించింది. టారిఫ్ విధానాలలో మార్పులు ఆర్థిక మార్కెట్లలో అప్పుడప్పుడు అస్థిరతలకు దారితీయవచ్చు. అయితే ఈ ఏడాది కేంద్ర బడ్జెట్?లో ప్రకటించిన నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్ మిషన్.. మేక్ ఇన్ ఇండియా వంటివి తయారీ రంగాన్ని మరింత బలపరుస్తాయి. తద్వారా.. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. భారత్ ఇప్పటికే అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఇందులో యూఎస్ఏ మాత్రమే కాకుండా.. ఒమన్, పెరూ, ఈయూ మొదలైన దేశాలు ఉన్నాయి. ఈ వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి. 2024-25లో దేశంలో అనేక ఆర్థిక ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ.. ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపులు కూడా దేశంలో అధికంగా ఉన్నాయి. మొత్తం మీద భారత్ ఆర్థిక వ్యవస్థలో పురోగతి ఉంటుందని ఆర్‌బీఐ వెల్లడించింది.

# పీఓకేను గురుదక్షిణగా ఇవ్వండి

## ఆర్మీ చీఫ్‌ను కోరిన జగద్గురు రాంభద్రాచార్య

ఢిల్లీ: భారత సైన్యాధిపతి (సీఓఏఎస్) జనరల్ ఉపేంద్ర ద్వివేది నిన్న మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు జగద్గురు రాంభద్రాచార్యను కలిసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)ను తిరిగి భారతదేశంలో కలపాలని, దానిని తనకు గురుదక్షిణగా సమర్పించాలని జగద్గురు రాంభద్రాచార్య ఆర్మీ చీఫ్‌ను కోరారు. ఈ సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జనరల్ ఉపేంద్ర ద్వివేది చిత్రకూట్‌లోని జగద్గురు ఆశ్రమానికి విచ్చేసినప్పుడు, ఆయనకు స్వామీజీ ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. లంకకు వెళ్లే ముందు హనుమంతునికి ఏ రామ్ మంత్ర దీక్షను ఇచ్చారో, అదే దీక్షను జనరల్ ద్వివేదికి కూడా ఇచ్చినట్లు జగద్గురు రాంభద్రాచార్య తెలిపారు. అనంతరం వారిద్దరి మధ్య ఆధ్యాత్మిక విషయాలపై చర్చ జరిగింది. ఆశ్రమంలోని ఇతర సాధువులు, విద్యార్థులతో కూడా ఆర్మీ చీఫ్ ముచ్చటించారు. ఈ భేటీ సందర్భంగా జగద్గురు రాంభద్రాచార్య, పీఓకేను తిరిగి సాధించి, దానిని తనకు గురుదక్షిణగా ఇవ్వాలని జనరల్ ద్వివేదిని కోరారు. హిందూ సంప్రదాయంలో గురువుకు శిష్యుడు సమర్పించే కానుక లేదా గౌరవాన్ని గురుదక్షిణ అంటారు. జగద్గురు రాంభద్రాచార్య ప్రఖ్యాత హిందూ ఆధ్యాత్మికవేత్త, సంస్కృత పండితుడు మరియు తత్వవేత్త. ఆయన అనేక గ్రంథాలను రచించారు. ఆయన వాక్కుకు దేశవ్యాప్తంగా విశేష ఆదరణ ఉంది. ఆర్మీ చీఫ్‌కు ఆయన చేసిన ఈ విజ్ఞప్తి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

### భారత్‌లో 24 కోట్లకు పైగా

# ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారు

హైదరాబాద్: భారత్, పాకిస్థాన్ మధ్య వివాదాన్ని హిందూ-ముస్లిం సమస్యగా చిత్రీకరిస్తూ పాకిస్థాన్ చేస్తున్న కుట్రపూరిత ప్రచారాన్ని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. భారత్‌లో 24 కోట్లకు పైగా ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారని, ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్లామిక్ పండితులు ఇక్కడ ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన అంతర్జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా సౌదీ అరేబియాలో పర్యటిస్తున్న భారత ప్రతినిధి బృందంలో ఒవైసీ సభ్యుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఒక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మేము ముస్లిం దేశం, భారతదేశం కాదంటూ పాకిస్థాన్ అరబ్ ప్రపంచానికి, ముస్లిం దేశాలకు తప్పుడు సందేశం ఇవ్వడం అత్యంత దురదృష్టకరం. భారతదేశంలో 24 కోట్ల మంది గర్వపడే భారతీయ ముస్లింలు నివసిస్తున్నారు. ప్రపంచంలోని ఏ పండితులను చూసుకున్నా మా ఇస్లామిక్ పండితులు గొప్పవారు. వారు అత్యుత్తమ అరబిక్ భాష మాట్లాడగలరు. తాము ముస్లిం దేశం కాబట్టే భారత్ తమను దెబ్బతీస్తోందని పాకిస్థాన్ చేస్తున్నది పూర్తిగా తప్పుడు ప్రచారం" అని ఒవైసీ అన్నారు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం పాకిస్థాన్ మానుకుంటే దక్షిణాసియాలో స్థిరత్వం నెలకొంటుందని ఆయన హితవు పలికారు. పాకిస్థాన్ సైనిక శక్తి గురించి ఆ దేశం చేస్తున్న ప్రగల్భాలను కూడా ఒవైసీ తోసిపుచ్చారు. "మే 9న ఏం జరిగింది? వారి తొమ్మిది వైమానిక స్థావరాలు లక్ష్యంగా చేసుకున్నాం. భారత్ తలచుకుంటే ఆ వైమానిక స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేయగలిగేది. కానీ, 'మేము మిమ్మల్ని హెచ్చరిస్తున్నాం, అలా చేయకండి, మమ్మల్ని ఆ మార్గంలోకి నెట్టకండి' అని వారికి చెప్పాలనుకున్నాం. తొమ్మిది ఉగ్రవాద సంస్థల ప్రధాన కార్యాలయాలపై దాడులు జరిగాయి. మరో దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే, హతమైన ఉగ్రవాదులకు నమాజ్ చేయించిన వ్యక్తి అమెరికాచే గుర్తించబడిన ఉగ్రవాది" అని ఒవైసీ వివరించారు.

# ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

మొదటి పేజి తరువాయి



వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం. విధ్వంస రాష్ట్రం పునర్నిర్మాణానికి పనిచేస్తున్నాం. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదు" అని చంద్రబాబు అన్నారు.

రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం

"ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ గడియలు. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి. భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం" అని సీఎం ప్రకటించారు.

# పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

మొదటి పేజి తరువాయి

పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో "మేకిన్ ఇండియా" కార్యక్రమం ప్రాముఖ్యతను "ఆపరేషన్ సిందూర్" నిరూపించిందని ఆయన తెలిపారు. "మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం," అని మంత్రి వివరించారు. "ఆపరేషన్ సిందూర్" సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. "శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్దగా ఖర్చు కాకపోవచ్చు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ విషయం ఇప్పుడు పాకిస్థాన్‌కు బాగా అర్థమవుతోందని హెచ్చరించారు.

# గిగ్ వర్కర్ల హక్కులకు కాంగ్రెస్ పెద్దపీట

మొదటి పేజి తరువాయి

కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల హక్కులు, గౌరవం, భద్రతకు హామీ ఇస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేయడం చారిత్రాత్మక ముందడుగు అని రాహుల్ ప్రశంసించారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని గిగ్ కార్మికులు మనకు ఆహారం, నిత్యావసర వస్తువులు చేరవేస్తారని ఆయన అన్నారు. అయినప్పటికీ, వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎలాంటి వివరణ లేకుండా యాప్‌ల నుంచి వారిని బ్లాక్ చేయడం, అనారోగ్యానికి గురైతే సెలవులు కూడా మంజూరు కాకపోవడం, వారికి చెల్లించే మొత్తాలు పారదర్శకత లేని అల్గోరిథమ్‌ల ద్వారా నిర్ణయించబడటం వంటివి గిగ్ వర్కర్ల ప్రధాన సమస్యలని ఆయన వివరించారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆర్డినెన్స్ ఈ పరిస్థితులను మార్చనుందని రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఆర్డినెన్స్ ద్వారా గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, న్యాయమైన ఒప్పందాలు, చెల్లింపుల విషయంలో అల్గోరిథమిక్ పారదర్శకత, ఏకపక్షంగా యాప్‌ల నుంచి తొలగించకుండా రక్షణ వంటివి లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. టెక్నాలజీ అనేది ప్రజలకు సేవ చేసేదిగా ఉండాలని, ఈ విషయంలో రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలు మార్గదర్శకంగా నిలిచాయని రాహుల్ అన్నారు. త్వరలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే బాటలో పయనిస్తుందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. గిగ్, ప్లాట్‌ఫామ్ ఆధారిత పనులు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నప్పటికీ, అవి పని సంబంధాలను పునర్నిర్మిస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల హక్కులే కేంద్రంగా ఈ వ్యవస్థలు ఉండాలని, ఈ విధానాన్ని ప్రతి రాష్ట్రానికి విస్తరిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

### ఏపీలో ఆదివారం కూడా

# రేషన్ షాపులు ఓపెన్

మొదటి పేజి తరువాయి



పంపిణీ చేయనున్న తరుణంలో, లబ్ధిదారుల సౌకర్యార్థం మరో ముందడుగు వేసింది. ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లోనూ రేషన్ దుకాణాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయనిలి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. గురువారం నాడు విజయవాడలో రేషన్ షాపు ద్వారా సరుకుల పంపిణీ ట్రయల్ రన్‌ను పరిశీలించిన అనంతరం మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో రేషన్ వాహనాల కోసం పనులు మానుకుని గంటల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి ఉండేదని, ఆ ఇబ్బందులను తొలగించడమే కాకుండా, లబ్ధిదారులకు మరింత వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. "ప్రజల సౌలభ్యమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. జూన్ 1 నుంచి 15 రోజుల పాటు రేషన్ సరుకులు పంపిణీ చేస్తాం. ఈ పదిహేను రోజుల్లో ఆదివారంతో సహా అన్ని రోజులూ షాపులు తెరిచే ఉంటాయి. దీనివల్ల రోజువారీ పనులకు వెళ్లేవారు, కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు తమకు వీలైన సమయంలో, ముఖ్యంగా సెలవు దినమైన ఆదివారం కూడా రేషన్ తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గతంలో చాలామంది లబ్ధిదారులు పనిదినాల్లో రేషన్ తీసుకోలేక ఇబ్బందులు పడేవారని, ఆదివారం షాపులు తెరిచి ఉంచడం వల్ల అలాంటి సమస్యలకు తెరపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాల్లోని ప్రైవేటు సంస్థల్లో పనిచేసే వారికి, వారాంతంలో మాత్రమే తీరిక దొరికే వారికి ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుందని అధికారులు చెబుతున్నారు. వృద్ధులు, దివ్యాంగులు షాపులకు రాలేని పక్షంలో, వారి ఇళ్ల వద్దకే సరుకులు అందజేసేలా డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కూడా మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం

మొదటి పేజి తరువాయి




అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను తిప్పికొట్టారని, పాక్ వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశామని గుర్తు చేశారు. సిక్కిం రాష్ట్ర 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. వాస్తవానికి ఆయన సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉన్నప్పటికీ, వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ పర్యటన రద్దయింది. దీంతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సిక్కింను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. "సిక్కింను కేవలం భారతదేశానికే కాకుండా, యావత్ ప్రపంచానికి ఒక హరిత ఆదర్శ రాష్ట్రంగా (గ్రీన్ మోడల్ స్టేట్) అభివృద్ధి చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ, పేదలు, రైతులు, మహిళలు, యువత అనే నాలుగు బలమైన మూలస్తంభాలపై ఇది రూపుదిద్దుకుంటోందని ప్రధాని వివరించారు. సిక్కిం రైతులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఇది రాష్ట్రంలోని యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిక్కిం ప్రజలకు ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మాస్ జాతర మహానాడు అదిరిపోయింది




కడప: దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. "తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోంది. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం.94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ ఆడుకునే పరిస్థితి. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు..ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు"

## సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం

" సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం" అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్..

మొదటి పేజి తరువాయి

నా మీద పడి ఏడిస్తే ఎలా?ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా? లిక్కర్ కేసు సమయంలో రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీ చేస్తే సొంత పార్టీ వాళ్లే కుట్రపూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, భాజపాపై మాట్లాడాలి కానీ.. నాపై దాడి చేస్తే ఎలా?

జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే వ్యతిరేకించా

భారాసను గంపగుత్తగా భాజపాకు అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. భాజపాలో భారాస విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నాపై దుష్ప్రచారం చేస్తున్నా పార్టీ స్పందించలేదు. నన్ను పార్టీ నుంచి ఎవరు బయటకు పంపుతారు?.. అంత సీన్ లేదు. కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపినట్లు జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం. భారాసలో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు.. ఆయన నాయకత్వంలోనే పనిచేస్తాను. వెన్నుపోటు పొడవడం నా లక్షణం కాదు... నేరుగానే పోరాడతాను. కొత్త పార్టీ అవసరం లేదు.. ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలు. లేఖలో నేను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుందా? కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? కడుపులో విషం పెట్టుకుని బయటకు నవ్వుతూ ఉండలేను. నా తండ్రికి వందల లేఖలు రాశాను.. తప్పేంటి?సాధారణంగా కేసీఆర్ లేఖను చదివాక చింపుతారు. ఈసారి అలా చింపలేదు. కుట్ర ఎవరు చేశారో నాకు తెలియదు... బయటపెట్టాలని అంటున్నాను. లీకు వీరుడా.. లీకు వీరులా? అనేది తెలియాలి.

కడుపులో బిడ్డను పెట్టుకుని ఉద్యమంలో పనిచేశా

దేశం వెలుపల ఐటీ సెల్లు పెట్టి నాపై పోరాడుతామంటే ఎలా?దొంగల్ని పట్టుకోమంటే చేతగాక నాపై ప్రతాపం చూపితే ఎలా? పార్టీ నాది అని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుంది.



కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే.. కేవలం 'ఎక్స్'లో పోస్టు పెట్టి వదిలేస్తే ఎలా? నేను ఏనాడూ పదవుల కోసం పోరాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ ఉద్యమంలో సైనికురాలిగా పనిచేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన ఉన్నారు తప్ప.. చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి? వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్.. గౌరవం ఉంటుంది. తెలంగాణ జాగృతి ఉద్యమ సంస్థ.. అది ఇవాళ పుట్టింది కాదు. పార్టీ చేయని కార్యక్రమాలను జాగృతి తరఫున చేస్తున్నాను. సాంస్కృతిక, సమకాలీన అంశాలపై బలంగా పోరాడాం.

నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర..

నా తండ్రిని, నా కుటుంబాన్ని వదిలి నేనెందుకు వెళ్తాను?నా కుటుంబానికి నన్ను దూరం చేసే ప్రయత్నం జరుగుతోంది. దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలి. నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారు. నేను ఎవరి నాయకత్వం కింద పనిచేయను.. కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. దామోదర్‌రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో నాకు తెలియదు. వాళ్లిద్దరూ ఎవరికి దగ్గరో తెలుసు కదా! వేరే నేత అంశంలో స్పందించిన పార్టీ.. నా విషయంలో ఎందుకు స్పందించడం లేదు? భారాస బలహీనమైతే కాంగ్రెస్, భాజపాలకు లాభం చేకూరుతుంది. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి కానీ.. 'ఎక్స్'లో పోస్టులకు పరిమితమైతే ఎలా?" అని కవిత ఘాటుగా వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్..

అలాగే, పార్టీ చేసే పనులు నేను సగం చేస్తున్నాను. అందుకే తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. కేసీఆర్‌కి కాళేశ్వరం నోటీసులు ఇస్తే.. పార్టీ పరంగా ఏం చేశారు?. తెలంగాణ తల్లి విగ్రహం మారిస్తే.. ఈ బీఆర్ఎస్ పార్టీ ఏం చేసింది?. అదానీ టీ షర్ట్స్ వేసుకొని హంగామా చేసి వదిలేశారు.పార్టీ కోసం కేసీఆర్‌కు వంద లేఖలైనా రాస్తాను. నేను 25 ఏళ్ల నుంచి కేసీఆర్‌కు లేఖలు రాస్తున్నాను. ప్రతీసారి లేఖలు చూడగానే కేసీఆర్ వాటిని చించేస్తారు.. కానీ, ఈసారి ఏమైందో లేఖ బయటకు వచ్చింది. అలాంటి లేఖను ఎందుకు బయట పెట్టారు. నేను జైలులో ఉన్న సమయంలో బీఆర్ఎస్‌ను బీజేపీలో కలపాలనే ప్రతిపాదన వచ్చింది. కానీ, నేను బీజేపీలో? కలపవద్దని చెప్పాను. వందకు 101 శాతం బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్రయత్నం జరుగుతోంది. నేను పార్టీలో ఉంటే బీఆర్ఎస్.. బీజేపీలో కలిసే అవకాశం ఉండదు. నేను ఉంటే అది కుదరని పని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారు. నేను కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాను. ఇవాళ తెలంగాణ వ్యతిరేకులు పనిచేస్తున్నారు. అది అడ్డుకునే ప్రయత్నం పార్టీ చేయట్లేదు. కేసీఆర్‌ను ఎప్పుడు కలిసేది ఇప్పుడు చెప్పలేను.. డెడ్‌లైన్ అంటూ ఏమీ లేదు' అని చెప్పుకొచ్చారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించిన జీ హెచ్ ఎంసి కార్పొరేటర్, డిప్యుటీ కమిషనర్



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్ :- ( జనం రిపోర్టర్ ) : గురువారం వనస్థలిపురం డివిజన్ శక్తి నగర్ కాలనీలో జరిగిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందితో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ,డిప్యూటీ కమిషనర్ సిలావత్, ఏఈ విగ్నేశ్వర, వర్క్ ఇన్స్పెక్టర్ శానిటేషన్ ఏఈ మనీ, శానిటేషన్ సూపర్వైజర్లు క్లీనింగ్ సిబ్బంది శక్తి నగర్ ప్రెసిడెంట్ అజయ్, అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఎల్బీనగర్ సర్కిల్ ఫోర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలి.... కేసులలో పరిశోధన పారదర్శకంగా ఉండాలి..... -పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా....




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 29. శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... సూదీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధానం చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవడంలో అధికారులు సమయస్పూర్తి వ్యవహరిస్తూ దర్యాప్తు కోనసాగించాలి అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని, బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని సూచించారు.తరుచుగా నేరాలకు పాల్పడే నేరస్థులపై సస్పెక్ట్, రౌడీ షీట్ల తెరవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని, పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారితో స్నేహపూర్వకంగా వుండాలని, భాధ్యయుతంగా విధులు నిర్వహిస్తూ బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## షాబాద్ మండలం మాచన్ పల్లి గ్రామానికి చెందిన టీ పి సి సి రాష్ట్ర కార్యదర్శి నాగరాగూడెం రాంరెడ్డి మాత్రృమూర్తి లక్ష్మమ్మ దశ దిన కర్మ లో పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భీమ్ భరత్ ..!!






వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల ( జనం రిపోర్టర్ ) : షాబాద్ మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి రామ్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ దశదినకర్మ లో పాల్గొన్న చేవెళ్ల కాంసెన్సీ ఇంచార్జి భీమ్ భరత్ గురువారంఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి ,రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, షా బాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్ , చేవెళ్ళ యూత్ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట రెడ్డి , వేణు , తొంట వెంకటయ్య , షాబాద్ మండల మాజీ సర్పంచ్ రవీందర్ , బాల కృష్ణ రెడ్డి , సంతోష్ రెడ్డి , అంతారం బుచ్చన్న , బాల్ రాజ్ , మల్లేష్ , ముడి మ్యాల ప్రభాకర్ రెడ్డి , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , మల్లేష్ ,మాజీ ఎంపీటీసీ కేబుల్ రాజు, విఠల్ యాదవ్ , షకీల్ అలి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...

రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 29. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా




సమావేశం గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి ప్రముఖ మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. స్థానిక కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో వారిధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, వానాకాలం పంటల పరిస్థితి, సన్నధాత స్కీమ్ తదితర అంశాలపై



సమగ్రంగా చర్చ జరిపారు.సమావేశానికి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారులు హార్కర వేణుగోపాల్ రావు, మంత్రి పొన్నం ప్రభాకర్ , అదివీ శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు.పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రామణారావు , ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మంత్రివర్యులు, పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, కలెక్టర్లు కూడా ఈ సమావేశానికి హాజరై సమీక్షా అంశాలపై వివరాలు ఇచ్చారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, పంట కొనుగోళ్లలో పారదర్శకత, ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై మంత్రివర్యులు సమగ్రంగా ఆదేశాలు జారీచేశారు.ఈ సమీక్షా సమావేశం జిల్లాలో అభివృద్ధికి దోహదపడే విధంగా అనేక నిర్ణయాలు తీసుకునే వేదికగా నిలిచింది...

## బోడుప్పల్లోని రా చెరువు సుందరీకరణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది....

### ఎట్టకేలకు మొదలైన రాచెరువు సుందరీకరణ పనులు

### ఫలించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి

### త్వరలోనే పనులు పూర్తి చేసేలా చూడాలి



సిటీ ఇన్చార్జ్,అనిల్ కుమార్ :- ( జనం రిపోర్టర్ ) : గత కొన్ని సంవత్సరాలుగా అతి గతి లేకుండా ఉన్న బోడుప్పల్లోని రా చెరువు సుందరీకరణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలించింది. గతేడాది %ఎవీణూ% నుండి నిధులు మంజూరు చేయించేందుకు గాను మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పట్టువదలని విక్రమార్కుడిలా అధికారుల చూట్టూ తిరిగి చివరకు నిధులు మంజూరు చేయించేలా కృషి చేశాడు. అనంతరం ఎస్టిమేషన్,సాంకేతిక సమస్య పరిష్కారం లాంటి పనులు పూర్తి అయ్యాకా టెండర్లు ఒకే చేసిన అధికారులు గురువారం నాడు పనులు మొదలు పెట్టారు. ఈ సుందరీకరణ పనులు పూర్తైతే రా చెరువు సమీపంలోని అనేక కాలనీల ప్రజలు కాలుష్యం నుండి విముక్తి అవుతారు. ముఖ్యంగా దోమల బెడద, ఈగలు,దుర్వాసన,మురుగు నీటి సమస్య నుండి ఉపశమనం పొందుతారు.రా చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం కావడంతో చుట్టూ పక్కల కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ పనులు మొదలు పెట్టడానికి కారకుడైన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒక్కరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ .కమిషనర్



పొన్నూరు మే 29 .జనం రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు గురువారం మీడియాకు తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఈనెల 31న లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో 5.714 మంది లబ్ధిదారులకు 2.47 కోట్లు నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. పురపాలక సంఘం పరిధిలోని లబ్ధిదారులు ఈ మార్పును గమనించవలసిందిగా కమిషనర్ తెలిపారు.

## వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు బోకం రామునాయుడు గారిని పరామర్శించిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ గారు



( జనం రిపోర్టర్ ) : ఈ రోజు సబ్బవరం ఎంపీపీ బోకం సూర్యకుమారి గారు భర్త మరియు పార్ట్ సీనియర్ నాయకులు బోకం రామునాయుడు గారు షుగర్ సంబంధిత సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు అని తెలుసుకొని పార్టీ సీనియర్ నాయకులుతో కలిసి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ గారు గుల్లేపల్లి



లోని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.అదీప్ రాజ్ గారు తో పాటు సీనియర్ నాయకులు గండి రవి కుమార్, మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, మాజీ జడ్పీటీసీ,జిల్లా అధికార ప్రతినిధి కోటన రాము,మాజీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాలిశెట్టి సురేష్ రాజ్ తదితరులు ఉన్నారు.

## మాధవ స్వామీ కళ్యాణ మంటపం మాధవ ధార రో లో 3 రోజులపాటు



( జనం రిపోర్టర్ ) : జరిగే యోగా శిక్షణ మరియు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ..జోనల్ కమీషనర్ గారు మరియు 50 వ వార్డ్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సనపల.వర ప్రసాద్ బి టెక్ మరియు



51 వ వార్డ్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సనపల.ఖీర్తి గారు మరియు పొదుపు సంఘాల లు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం 3 రోజుల పాటు కొనసాగు తుంది...

## కడప మహానాడు కార్యక్రమంలో చాట్రాయి మండల నాయకులు....



చాట్రాయి, ( జనం రిపోర్టర్ ) : ఏలూరు జిల్లా నూజవీడు నియోజకవర్గం చాట్రాయి మండలం నుంచి కడప లో జరుగుతున్న, మహానాడు కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లడం జరిగింది.మహానాడు వేదిక వద్ద భోజన వసతి సౌకర్యాలు చాలా బాగున్నాయాని,నూజివీడు నియోజకవర్గం నుంచి బసు.సౌకర్యం ఇతర వాహనాలు సమాకూర్చి వసతి కల్పించిన గృహనిర్మాణమ్. సమాచారం శాఖ మాత్యులు కొలుసు పార్థసారధి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చాట్రాయి మండల అధ్యక్షులు ఇజ్జిగాని వెంకటేశ్వరావు,పుచ్చకాయల నోబుల్ రెడ్డీ ,మండలం మాజీ బీసీ సెల్ అధ్యక్షులు ఇజ్జిగాని నాగార్జున. జనర్ధనవరం టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు మాదాసు పుల్లయ్య , మండల బీసీ సంఘం ఉపాధ్యక్షులు వంగల సుబ్బారావు, పర్వతపురం టీడీపీ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు, బూబత్తుల చెన్నారావు, బొర్రా నాగేశ్వరావు తదుపరి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ కూడలిని విస్తరించండి ,సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలి...

## శాఖ కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 29. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మూడు డివిజన్లో కలయిక అయిన ఎల్బీనగర్ కూడల్ని విస్తరించి అభివృద్ధి చేయాలని సిపిఐ ఎల్బీనగర్ శాఖ కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. 11 31 25 డివిజన్ల ఆనుకొని ఉన్న ఎల్బీనగర్ కూడలి చిన్నగా ఉండడం వల్ల బైక్ ఆక్సిడెంట్ లో కావడం ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడం వల్ల వాహనాలు స్కిట్ కావడం జరుగుతుందని వారన్నారు, అంతేకాకుండా నూతనంగా నర్సింగ్ కళాశాల ఆ కూడలికి సమీపంలోనే నిర్మాణం కోసం ఏర్పాట్లు జరుగుతున్న క్రమంలో ఇటు ఓసి 5కి వెళ్లే కార్మికులు, నర్సింగ్ కళాశాలకు వచ్చే విద్యార్థులతో పాటు నిత్యం ప్రజల రవాణా జరుగుతున్న క్రమంలో కనీసం 60 ఫీట్ల రోడ్డు నిర్మించి కూడలిలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ముఖ్యంగా రాబోయేది వర్షాకాలం కనుక 32వ. డివిజన్ నుండి ప్రవహిస్తున్న ప్రధాన నాలను పూర్తిగా పూడిక తీసి చాలాచోట్ల సైడ్ వాల్స్ కూలిపోవడం జరిగింది వాటిని నిర్మించి, ఎక్కడ నాలా లో మురుగునీరు జమ కాకుండా రామగుండం నగర ఇన్చార్జి కమిషనర్ దృష్టి సారించాలని కోరారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని అనేక కూడా లను రోడ్లను విస్తరించడానికి ఏర్పాట్లు చేస్తున్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ 32వ. డివిజన్ అభివృద్ధి మీద కొంత దృష్టి సారించాలని డిఎంఎఫ్టి నిధులు కానీ, సింగరేణి నిధులు కానీ వెచ్చించి ఎల్బీనగర్ కూడలిని అభివృద్ధి చేయడంతో పాటు 60 ఫీట్ల రోడ్డు నిర్మించాలని సూర్య డిమాండ్ చేశారు.

# పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకత, ముందంజ...

బోనస్ చెల్లింపుల్లోనూ పెద్దపల్లి టాప్...

మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలి...

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు....




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 29. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, వానాకాలం పంట సన్నద్ధత ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు జిల్లాల కలెక్టర్లతో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...గత వర్షాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 1234 కోట్ల రూపాయలు సన్నవడ్లకు బోనస్ గా చెల్లించగా, అందులో 114 కోట్ల రూపాయలు పెద్దపల్లి జిల్లాకే చెల్లింపులు చేయడం జరిగిందని, అలాగే, 59 కోట్ల రూపాయలు పెద్దపల్లి నియోజకవర్గానికి బోనస్ డబ్బులు అందాయన్నారు. ఇట్టి చెల్లింపులు రాష్ట్రములోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. జిల్లాలో 3.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి, 91శాతం డబ్బులను రైతులకు సకాలంలో అందించి ప్రభుత్వానికి ఎంతో పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందన్నారు. ఎలాంటి కటింగులు లేకుండా ధాన్యాన్ని సేకరిస్తున్నట్టు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10 నుండి 15 కిలోల చొప్పున కటింగులు పెట్టి రైతులను నిలువునా దోచుకున్నారని, గతంలో కొందరు మిల్లర్లు సిఎంఆర్ పెట్టకుండా ఎగవేసిన బకాయిలను సైతం రాష్ట్ర ప్రభుత్వం రాబట్టి ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. ఇదే క్రమంలో ఇటీవల ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా సేకరించిన సన్న వడ్లను మిల్లర్లకు అప్పగించడం జరిగిందని, అయితే ప్రస్తుత సీజన్లో ఇట్టి వడ్లకు నూక శాతం ఎక్కువగా ఉంటుందని, మిల్లర్లు ఆందోళన చెందుతున్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఇట్టి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన మంత్రి ని కోరారు. అలాగే పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి సాగునీటి సమస్య లేకుండా చూడాలని మంత్రిని కోరారు. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో కాకతీయ కాలువకు ఎలాంటి మరమ్మతులు చేయలేదన్నారు. ప్రస్తుతం వరద కాలువ ద్వారా నీటి పంపిణీ చేసి రైతులను ఆదుకోవడమే కాకుండా రెండు టీఎంసీల నీటిని ఆదా చేయడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించి నిర్మాణాలు పూర్తి చేయకుండా, ఆర్థిక ఇబ్బందుల వల్ల వదిలివేసిన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. ఈ సమస్యను పరిష్కరించి కొత్తగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, కలెక్టర్లు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో పాల్గొన్న తెలంగాణ లీగల్ సేల్ రాష్ట్ర సెక్రెటరీ



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి న్యాయవాది అశోక్ కుమార్ హాజరయ్యారు. ఐదు లక్షల మంది హాజరైన ఈ మహానాడులో తను పాల్గొనడం నిజంగా అదృష్టమని అశోక్ కుమార్ అన్నారు. మహానాడు కార్యక్రమానికి తన ఆహ్వానించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు పార్టీ నాయకులకు తాను రుణపడి ఉంటానని ఆయన అన్నారు. తన ఆహ్వానించినందుకు పార్టీ శ్రేణులకు అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# జనభేరి విజయంతో... మరింత ఉత్సాహంతో పనిచేస్తాం

## జిల్లా అభివృద్ధిలో కంకణబద్ధులం అవుతాం

## సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం నిర్వహించిన జనభేరి బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చి మమ్మల్ని ఆశీర్వదించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.గురువారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో బుదవారం నిర్వహించిన జనభేరి సభ సక్సెస్ వెనుక బీసీ పొలిటికల్ జేఏసీ నాయకుల సమిష్టి కృషి దాగి ఉందన్నారు. సభను విజయవంతం చేయాలని కేవలం ఒక్క పిలుపు ఇవ్వడంతో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 20 వేల మంది స్వచ్ఛందంగా తరలివచ్చారని, దీంతో మాపై బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహంతో పనిచేస్తామన్నారు.బీసీ పొలిటికల్ జేఏసీకి ఆడపడుచుల అండదండలు మెండుగా ఉన్నాయని అనడానికి నిన్న జరిగిన జనభేరి సభ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు గ్రామస్థాయి నుంచి ఒక పటిష్టమైన వ్యవస్థ, క్యాడర్, ఉంటుందని, అలాంటి పార్టీలకు దీటుగా జనభేరి సభ విజయవంతం కావడం వెనుక జిల్లా ప్రజలకు మాపై ఉన్న నమ్మకాన్ని గుర్తుగా సూచిస్తుందన్నారు. కొద్దిమందితో ప్రారంభమైన బీసీ పొలిటికల్ జేఏసీ నేడు ఒక వ్యవస్థగా మారిందన్నారు. మేము జనభేరి సభ ద్వారా ప్రజల ముందు పెట్టిన డిమాండ్లను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు పరిష్కరించాలని, లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ తరపున అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, వారిని గెలిపించుకుని సమస్యలు కూడా మేమే పరిష్కరించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అద్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు అనగా 29-05-2025 తేదీన

## 90 వ వార్డ్ లో నున్న స్కూల్ నందులియోగాంధ్ర శిక్షణ ప్రారంభం




(జనం రిపోర్టర్) :జూన్ 21, 2025 తేదీన విశాఖపట్నం లో జరగబోవు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేసే సన్నాహాల్లో భాగంగా ఈరోజు అనగా 29-05-25 తేదీన స్తానిక పాఠశాల నందు 89, 90, 91, 92 వార్డులకు సంబంధించిన యోగా ట్రైనర్ లకు శిక్షణ శిబిరాని




ప్రారంభించిన 90 వార్డు కార్పొరేటర్ శ్రీ బొమ్మిడి రమణ గారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ యోగా భౌతిక ఆరోగ్యనే కాక మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుందని, యోగా క్రమం తప్పక పాటించాలి అని, ఆరోగ్య ఆంధ్రా సాధనలో మనం అందరం ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మరియు శ్రీ గణ బాబు గారి ఆలోచనలకు తోడ్పాటు అందించి, మన నగరం లో జరగబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జివియంసి జోన్ 8 చిరంజీవి,శ్రీను యోగా మాస్టర్ ట్రైన్స్, సచివాలయ సిబ్బంది, ఆర్పీ లు, స్తానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. సదా మీ సేవలో,బొమ్మిడి రమణ,90వ వార్డ్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మెంబెర్,జీవీఎంసీ.

# మీడియాకు ఆహ్వానం




(జనం రిపోర్టర్) :ఆదివారం, జూన్ 1న సినిమా ప్రదర్శనను నిర్వహించనున్న వైజాగ్ సినీఫైల్స్నిజమైన కళ వాస్తవికతకు అద్దం పడుతుంది. మంచి సినిమా కూడా అటువంటి కళే! 2024 జూలై మొదలు వైజాగ్ సినీఫైల్స్, మంచి కళను అర్థం చేసుకోవడానికి, మన సమాజాన్ని బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడే ప్రగతిశీల సినిమా ప్రదర్శనలను నిర్వహిస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగానే, ఆదివారం, జూన్ 1 మధ్యాహ్నం 2:30 గంటలకు విశాఖపట్నం లాసన్స్ బే కాలనీలోని %జనాు%లో స్పానిష్ చిత్రం "ది బటర్ ఫ్లైస్ టంగ్" చిత్రప్రదర్శనను నిర్వహిస్తోంది. నగరంలోని సినిమా ఔత్సాహికులు ఈ ప్రదర్శనకు హాజరు కావాలని, మీడియా ప్రొఫెషనల్స్ కూడా హాజరయ్యి దీనిని కవర్ చేయవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.మరిన్ని వివరాల కోసం నిర్వాహకులను (7085755584) సంప్రదించండి.ఈ ఆహ్వానాన్ని ప్రచురించి మరింత మందికి చేరవేయవలసిందిగా మీడియా మిత్రులను అభ్యర్థిస్తున్నాము.

# కోటి తొంబై లక్షల ఇన్సూరెన్స్ అందజేత

## మృతుని కుటుంబానికి అండగా టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ

నమ్మకమైన టాటా ఏఐఏ టర్మ్ ఇన్సూరెన్స్ ద్వారా మీ కుటుంబానికి

ఆర్థికపరమైన జీవిత భద్రత కల్పించండి బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి




కరీంనగర్,(జనం రిపోర్టర్) : రోడ్డు ప్రమాదంలో సాయి కుమార్ గౌడ్ ఆకస్మిక%శీ%గా మృతి చెందడం తొందరగా వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.అయితే ముందుగా తీసుకున్న టాటా ఏ ఐ ఏ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ద్వారా కుటుంబానికి ఆర్థికంగా భారీ భద్రత లభించింది. సాయి కుమార్ గౌడ్ గత జనవరి 17, 2025న టాటా ఏ ఐ ఏ అడ్వైజర్ అయినటువంటి గజ్వేల్ కు చెందిన షేర్పల్లి ఆంజనేయులు ద్వారా వార్షిక ప్రీమియంగా 1,25,127 చెల్లించి టర్మ్ పాలసీ తీసుకున్నారు. మార్చి 9, 2025న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు.అయన నామినీగా ఉన్న అంకంగారి ప్రసన్న ఏప్రిల్ 8న క్లెయిమ్ ప్రక్రియ ప్రారంభించారు. అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించిన అనంతరం మే 19, 2025న క్లెయిమ్ మొత్తం 1,90,00,000 ,వారి ఖాతాలోకి జమ చేయబడింది. పాలసీ తీసుకున్న మూడు నెలల్లోనే అనుకోని ప్రమాదంలో మరణించినప్పటికీ కోటి 90 లక్షల ఇన్సూరెన్స్ డబ్బులను నామిని అయినటువంటి అంకం గారి ప్రసన్న అకౌంట్లో జమ చేయడం జరిగింది.టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత:ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ జోనల్ హెడ్ భరణి యారడ మరియు కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఒక సాధారణ ప్రీమియంతో అకాల మరణంలో కుటుంబానికి కోట్లలో భద్రత అందేలా టర్మ్ ఇన్సూరెన్స్ పనిచేస్తుంది. ప్రతి కుటుంబనేత, జీవిత భద్రతకు ఈ కాలంలో టర్మ్ బీమా తప్పనిసరి.ఈ ఉదాహరణ పాలసీ తీసుకున్న 45 రోజులలో ఆక్సిడెంట్ ద్వారా మరణించిన వ్యక్తి కుటుంబానికి కోటి రూపాయల బీమా తో పాటు 90 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరిగింది, మీకు బీమా విషయంలో ఎలాంటి అపోహలు ఉన్న తొలగించడానికి మేము రెడీగా ఉన్నాము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఎంప్లాయిస్, ఆదర్శ కుమార్,లీడర్స్, రాయపోలు ప్రసాద్, దూలం రమేష్, గూడెల్లి రాజు, నరేందర్ రావు, జోగు అనిల్,గుంటి సంపత్ అడ్వైజర్లు, షేర్ పల్లి ఆంజనేయులు, విద్య సాగర్,వెన్నల స్వామి పాల్గొన్నారు.

# దుర్గంధ భరితం పొన్నూరు మటన్ మార్కెట్..

రోజుల తరబడి మార్కెట్ లో పేరుకుపోయిన వ్యర్థాలు .

అపరిశుభ్ర పరిసరాలు. పారిశుధ్యం అధ్వాన్నం.



పొన్నూరు మే 29. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు మటన్ మార్కెట్ లో రోజుల తరబడి జంతువుల వ్యర్థాలు తీయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుంది. పొట్టేళ్లను మేకలను ఇక్కడే వధించి వాటి వ్యర్థాలను అక్కడే పడ వేస్తున్నారు. వ్యర్థాలు రోజుల తరబడి శుభ్రం చేయకపోవడం వలన పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయి. ఈగలు ముసురుకొని ఆ ప్రాంతమంతా అధ్వానంగా తయారైంది. అక్కడ పరిస్థితి గురించి దుకాణదారులను అడిగితే మున్సిపాలిటీ వారు శుభ్రం చేయుట లేదని సమాధానం ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన వ్యర్థాల నుంచి వచ్చే నీరు ఒకచోట చేరి కలుషిత వాతావరణం గోచరిస్తుంది. ఇది మటన్ మార్కెట్ నా, లేక డ్రైనేజీ మురుగు కాలువ అనే చందంగా అక్కడ వాతావరణం ఉంది. లిపొన్నూరు పట్టణానికి కబేళా లేకపోవడంతో ఇక్కడే జంతువులను వధించి విక్రయిస్తున్నారు.వచ్చే వ్యర్థాలు పేడ అక్కడే డబ్బాల్లో పడవేస్తున్నారు. మరుసటి రోజు మున్సిపాలిటీ ట్రాక్టర్ వచ్చి ఆ వ్యర్థాలను తీసుకువెళుతుంది. కానీ కొన్ని రోజులుగా ఈ వ్యర్థాలు తీసుకువెళ్లకపోవడంతో పేరుకుపోయి మురికి కూపంలో మారింది. కబేళా పేరుతో మున్సిపాలిటీ పన్నులు వసూలు చేస్తుంది. కానీ కబేళా మాత్రం లేదు. కబేళా ఏర్పాటు చేయాలని అటు పాలకులకు గానీ ఇటు అధికారులకు గాని పట్టలేదు. నిబంధనల ప్రకారం జంతువులను కబేళాలో వధించాలి. జంతువు ఆరోగ్యం పశు వైద్యుడు పరీక్షించాలి. తినడానికి యోగ్యమైతేనే జంతువులు వధించాలి. రోగాలు ఉన్న యో లేదో వైద్యుడు పరీక్షించాలి. వైద్యుడు నిర్ధారించి ముద్ర వేయాలి.ఇప్పుడే వాటిని విక్రయానికి పెట్టాలి .కానీ అలాంటివి ఏమీ ఇక్కడ జరగటం లేదు. ఎక్కడైతే మాంసం విక్రయిస్తారో అక్కడే జంతువులను వధిస్తున్నారు. ఈ విషయం మున్సిపాలిటీకి పట్టినట్టు లేదు. రోగాలు ఉన్న జంతువుల కోస్తే ఏంటి పరిస్థితి....!రోగాల బారిన పడిన జంతువులను వధించి విక్రయిస్తే పరిస్థితి ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ కసాయి జరుగుతున్నా...... సంబంధిత అధికారులకు చీమ కుట్టినట్టుగా కూడా లేదు. రోగాల బారిన పడిన మేక మాంసం తింటే దీర్ఘకాల రోగాలు తప్పవని వైద్యులు చెబుతున్నారు.పర్యావరణ పరిరక్షణకు,వాయు కాలుష్యానికి ఇది పెను ముప్పుగా తయారయ్యే ప్రమాదం లేకపోలేదు.తీసికట్టుగా మారిన పారిశుద్ధ్య నిర్వహణ పట్టణంలో పారిశుధ్యం మెరుగుగా కనబడుతున్న మార్కెట్లో పరిస్థితి అధ్వానంగా మారింది. పన్నులు వసూలు చేస్తున్న మార్కెట్లోనే పరిస్థితి ఇలా ఉంటే ఇంక బయట ఎలా ఉంటుందని విమర్శిస్తున్నారు. శిథిలమవుతున్న భవనం..దశాబ్దాల క్రిందట నిర్మించిన చేపలు, మాంసం మార్కెట్ భవనం శిథిలావస్థకు చేరింది. నామ్ కే వాస్తేగా పైపైన మరమ్మతులు చేస్తున్నారే కానీ శాశ్వత మరమ్మతులు చేయటం అప్పటి ప్రభుత్వం ఈ చేపలు, మార్కెట్ భవనాన్ని రెండంతస్తులు నిర్మించారు. అప్పటి ప్రభుత్వ అధికారులు ముందు చూపు లేక రెండు అంతస్తులు భవనాన్ని నిర్మించి చేతులు దులుపుకున్నారు. నిజానికి ఈ భవనం రెండంతస్తులు అవసరం లేదు. ఈ మార్కెట్లో పరిస్థితిని చూసి ప్రజారోగ్యాన్ని మున్సిపాలిటీ పూర్తిగా గాలికి వదిలేసిందని ఘాటు విమర్శలు చేస్తున్నారు. దీనిపై నాయకులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ముప్పై ఏళ్లుగా మురుగుకలువలు నోచుకోని దళిత వాడలు....

## ఎన్నికల ముందు హామీలు ఐపోగానే ఊసే ఉండదు.....

## వర్షాకాలం విషపురుగులు.దోమలతో అనారోగ్యాలు.....



చిగురుమామిడి (జనం రిపోర్టర్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామంలోని దళిత వాడలు గత ముప్పై ఏండ్లుగా సరిగ్గా మురుగు కలువలు లేక జనాలు నానా అవస్థలు పడుతూ నిత్యం అనారోగ్యాలకు గురి అవుతున్నారు....నవాబ్ పేట గ్రామ పదవ వార్డు కాలనీ లోగత ముప్పై ఏళ్ల నుంచి మురికి కాలువ లేక ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు,ముఖ్యంగా, ఇళ్ల నుంచి వాడుక నీరు బయటకు వెళ్లే మార్గం లేక, అది ప్రధాన రోడ్లపై చేరి, నిలిచి ఉంటు వర్షం నీరు కూడా కాలువల ద్వారా పారదు, ఫలితంగా రోడ్లపై నీరు నిలిచి ఉండటం, దుర్వాసన మరియు దోమలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.ముఖ్యంగాకాలువలు లేక ఇళ్ల నుంచి వచ్చే నీరు రోడ్లపైనే నిలిచి ఉంటుంది, ఇది ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుంది.మరియు దుర్వాసన వస్తుంది, ఇది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముందస్తు వర్షాలతో కాలనీ లో నీరు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగి, మలేరియా మరియు ఇతర దోమ ద్వారా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.నీరు నిలిచిపోవడం వల్ల రోడ్లు దెబ్బతింటాయి,కాలనీలో మురికి కాలువ లేకపోవటం వల్ల పదవ వార్డు కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లిఈ సమస్యను పరిష్కరించడానికి కాలువలను నిర్మించగలరని ఆశిస్తున్నారు

# పేద విద్యార్థినికి పెద్ద సాయం
# తండ్రి మరణంతో నిలిచిన చదువు

### ఉచిత విద్య అందించేందుకు ముందుకు వచ్చిన పాఠశాల యాజమాన్యం




చొప్పదండి, జనం రిపోర్టర్:కుటుంబ పెద్ద ఆకస్మిక మరణంతో పేదింటికి చెందిన ఆ కుటుంబంలో చీకట్లు అలుముకున్నాయి.రెక్కాడితే గాని డొక్కాడని ఆ ఇంటిలో పూట గడవడమే గగనకుసుమం కాగా, తల్లి కూలీ పనులు చేస్తుండగా, పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు ఇంటికే పరిమితమయ్యారు. తండ్రి మరణంతో అర్ధాంతరంగా చదువు ఆపేయటం తెలుసుకున్న పాఠశాల యాజమాన్యం ఓ బాలికకు ఉచిత విద్య ను అందించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఆ బాలికకు ఉచిత ప్రవేశం కల్పిస్తూ పాఠశాల యాజమాన్యం ఉత్తర్వులు కూడా విడుదల చేసింది. వివరాల్లోకి వెళితే... చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన చీకట్ల మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. నిరుపేద వర్గానికి చెందిన ఆయన కూలి నాలి చేస్తూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్నాడు. ప్రమాదంలో ఆయన మరణించడంతో కుటుంబ పోషణ భారంగా మారి, పిల్లల చదువులు కూడా నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న గ్రామంలోని అక్షయ పాఠశాల నిర్వాహకుడు తమ్ముడి కనకరాజు దివంగత మహేందర్ ఇంటికి వెళ్లి పెద్ద కూతురు సిరి చందన కు నర్సరీలో ఉచితంగా విద్య అందిస్తానని హామీ ఇచ్చాడు. ఇచ్చిన హామీ మేరకు గురువారం తన పాఠశాలలో ఆమెకు ప్రవేశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశాడు. ఉచిత విద్యను అందిస్తూ తన ఉదారతను చాటుకున్న పాఠశాల కరస్పాండెంట్ కనకరాజును గ్రామస్తులు అభినందించారు. నిరుపేద కుటుంబంలోని చిన్నారి పట్ల ఉదారతను కనబరచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# దేవి రోహిత్ కు స్ఫూర్తి పురస్కారం......



రామగుండం:జనం రిపోర్టర్: రామగుండం:మే 29. వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ. వార్షికోత్సవాల సందర్భంగా జూన్ నెల 10న. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని దేవి రోహిత్ అందుకోనున్నారు... అతి చిన్న వయసులోనే 14 సార్లు రక్త దానం చేసి రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణదాతగా నిలుస్తున్నారు, తనతో పాటు తన స్నేహితులను ప్రోత్సహిస్తూ తన కుటుంబ సభ్యులనుకూడా రక్తదానం చేపిస్తూ, ప్రజలలో అవగాహన కల్పిస్తూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని క్లబ్ ట్రైనర్ గా, వివిధ రకాల సమాజ సేవ, ఆధ్యాత్మికత. కార్యక్రమాల్లో . యోగ వాలంటీర్ గా, పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న దేవిరోహిత్ ను వసుంధర విజ్ఞాన వికాస మండలి జ్యూరీ కమిటీ అభినందనలు తెలుపుతూ స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక చేసింది..

# పోలీసుల అదుపులో రెండు ముసక లారీలు..




పొన్నూరు మే 29 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ పోలీసులు గురువారం అనుమతి లేని రెండు బసక లారీలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పొన్నూరు అర్బన్ స్టేషన్ కు తరలించారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా పట్టణంలో జోరుగా తిరుగుతున్న బుసక లారీలను సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నట్లు అర్బన్ పోలీసులు మీడియాకు తెలిపారు. లారీలు ఎవరివి? ముసకను ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు? అనే అనే కోణంలో విచారిస్తున్నారు. పట్టణ ప్రాంతంలో ఇసుక ,బుసక, గ్రావెల్ ,మట్టిని యదేచ్ఛగా తరలించడం వలన ఇప్పటికే పలు ప్రాంతాలలో ప్రమాదాలు జరగటం గమనార్హం. వీటిపై పోలీసులు చర్యలు చేపట్టటం లేదని పలు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసు, సంబంధిత శాఖల అధికారులు అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న లారీలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

# ఆయిల్ పామ్ రైతు..బంగారు రైతు..
# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



చొప్పదండి, జనం రిపోర్టర్: చొప్పదండి మండల కేంద్రం లో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతు మంచి ఆదాయం పొందవచ్చునని అంతర పంటల ఆదాయం ఆయిల్ పామ్ తోటలలో నాలుగు సంవత్సరాల తర్వాత ఆయిల్ పామ్ దిగుబడి ప్రారంభం అవుతుందని ఆయిల్ పామ్ తోటలో అంతర పంటగా పాక్షిక నీడ అవసరమాయ్యే, కోకో, వక్క, పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయిల్ పామ్ పెట్టిన రైతులనువ్వు లోహియా ఎడిబుల్ ఆయిల్స్ మరియు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఈవో రమ్య శ్రీ, లోహియా డిప్యూటీ మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్, ఫార్మర్స్ సోమ మల్లారెడ్డి,గుర్రం మల్లారెడ్డి, గుర్రం భూం రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, మర్రిమడ్ల అంజయ్య,కునమల్ల చంద్రయ్య,రాజేష్ పవర్ లోక వంశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# .ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల




(జనం రిపోర్టర్):- మే 29.ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముఖ్య అతిధిగా నిర్వహించిన జై హింద్ యాత్ర మరియు సభలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు,తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు,దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ గారు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి గారు,మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హనుమంత్ రావు గారు, కూన శ్రీశైలం గౌడ్ గార్లతో కలిసి పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి గారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి గారు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ గారు,కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ గారు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ గారు మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన
# ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్యేల బృందం



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్ (జనం రిపోర్టర్):- మే 29. ఉమ్మడి మహబూబ్?నగర్?జిల్లా కు ఐఐఐటి ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఎమ్మెల్యేల కృతజ్ఞతలు.... ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు ట్రిబుల్ ఐటీ కళాశాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో నేడు జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి గారి నివాసంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ డా "వాకిటి శ్రీహరి గారు ,జడ్చర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ జానం పల్లి అనిరుద్ రెడ్డి గారు, మహబూబ్ నగర్ శాసన సభ్యులు గౌరవ శ్రీ యెన్నం శ్రీనివాసరెడ్డి గారు ,దేవరకద్ర శాసన సభ్యులు గౌరవ శ్రీ జి .మధుసూదన్ రెడ్డి గారు, నారాయణపేట శాసన సభ్యురాలు శ్రీమతి చిట్టెం పర్ణిక రెడ్డి గారు, షాద్ నగర్ శాసన సభ్యులు గౌరవ శ్రీ వీర్లపల్లి శంకర్ గారు,వనపర్తి శాసన సభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి గారు

# పోలీసుల అదుపులో రెండు బుసక లారీలు..




పొన్నూరు మే 29 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు అర్బన్ పోలీసులు గురువారం అనుమతి లేని రెండు బుసక లారీలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పొన్నూరు అర్బన్ స్టేషన్ కు తరలించారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా పట్టణంలో జోరుగా తిరుగుతున్న పుష్క లారీలను సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నట్లు అర్బన్ పోలీసులు మీడియాకు తెలిపారు. లారీలు ఎవరివి? బుసకను ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు? అనే అనే కోణంలో విచారిస్తున్నారు. పట్టణ ప్రాంతంలో ఇసుక ,బుసక, గ్రావెల్ ,మట్టిని యదేచ్ఛగా తరలించడం వలన ఇప్పటికే పలు ప్రాంతాలలో ప్రమాదాలు జరగటం గమనార్హం. వీటిపై పోలీసులు చర్యలు చేపట్టటం లేదని పలు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసు, సంబంధిత శాఖల అధికారులు అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న లారీలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

# రైతు రాజు అయ్యేది ఎన్నడో ?
# పంట చేతికొచ్చిన తప్పని తిప్పలు.

### కరెంటు లేక బ్యాంకుల ముందు పడి కాపులు ఎంతసేపు ఉన్నా లిమిటెడ్ అమౌంటు



చిగురుమామిడి( రిపోర్టర్ ): కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలోని యూనియన్ బ్యాంకులో ఖాతా లబ్ధిదారులు నేటి రోజున కరెంటు లేక నానా ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యంగా రైతుల పెట్టుబడి సమయం ఆసన్నమైనందున వారి యొక్క పెట్టుబడులకై బ్యాంకుకు రాగా లిమిటెడ్ అమౌంట్ పెట్టడం వల్ల, ఒక్కో ఖాతాదారునికి 20,000 అమౌంట్ ఇవ్వడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మా డబ్బు అయినప్పటికీ మాకు సకాలంలో అందడం లేదని రైతులు వాపోయారు. పెన్షన్ దారులు క్రాప్ లోన్ రెన్యువల్ వచ్చిన రైతులు ఖాతాదారులు, చాలా ఇబ్బందులకు గురయ్యారు. రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని ఇక్కడున్న రైతులు పెన్షన్ దారులు వాపోయారు జనరేటర్ చేడిపోవడం వల్ల కరెంటు లేకపోవడం వల్ల మీరందరి ఇబ్బందికి మేము చింతిస్తున్నామని బ్యాంకు వారు తెలిపారు.




# జిల్లా కలెక్టరేట్ లో
# మంత్రులతో ఎమ్మెల్యేలతో సమీక్ష సమావేశం




హసన్ పర్తి మండలం మే 29 జనం రిపోర్టర్ :హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, వ్యవసాయం వర్షాకాల ముందస్తు ప్రణాళిక,ఇందిరమ్మ ఇల్లు, భూభారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్, ఆవిర్భావ దినోత్సవ వేడుకల



నిర్వహణ తదితర అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ,ప్రభుత్వ విప్ రామచందర్ నాయక్, ఎంపీ కడియం కావ్య, బలరాం నాయక్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, హనుమండ్ల యశస్విని రెడ్డి, భూక్యా మురళి నాయక్ తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఅనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూవర్ధన్నపేట నియోజకవర్గంలో 95% ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని అన్నారు.ఇతర జిల్లాల నుండి తన నియోజకవర్గంలోని మిల్లులకు ధాన్యం వస్తుందని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మేయర్ గుండు సుధారాణి,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస జనగామ, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు,ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# గుండాల గ్రామంలో
# నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: దోమ మే 29 (జనం రిపోర్టర్) పరిగి నియోజకవర్గంలోని దోమ మండల పరిధిలోని గుండాల గ్రామంలో భారీ గా వర్షం పడటం వల్ల ఇంటి పక్కన ఉన్న నీటి గుంతలో ఇద్దరు




చిన్నారులు ఆడుకుంటూ నీటిలో పడిపోయారు. గుంత లోతుగా ఉండటంతో ఇద్దరు చిన్నారుల విషాదం నీటి గుంతలో పడి 11 ఏళ్ల వయసు గల ఇద్దరు చిన్నారులు మృతి

# విశాఖపట్నం జోన్ 8 జీవీఎంసీ అధికారుల పనితీరు,



జనం రిపోర్టర్:విశాఖ ఇంచార్జ్,పెందుర్తి మురికి కాలువలు శుభ్రపరిచే క్రమంలో, కాలువలో ఉన్న చెత్తంతా శుభ్రపరిచి దానిని యవేచ్ఛగా వీధుల్లో వదిలిన వైనం.

## సొంత పార్టీ నేతల విమర్శలపై స్పందించిన శశిథరూర్



న్యూఢిల్లీ : సొంత పార్టీ నేతల విమర్శలపై కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ స్పందించారు. సర్జికల్ స్ట్రైక్స్‌పై తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు వక్రీకరించారని, పనామా పర్యటనలో తాను గతంలో జరిగిన స్ట్రైక్స్ గురించి ప్రస్తావించలేదని శశిథరూర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన 'నా మాటలను వక్రీకరించడానికి విమర్శకులకు స్వాగతం చెబుతూ.. కానీ నేను నిజంగా మంచి పనులు చేయాల్సి ఉంది' అని థరూర్ కాంగ్రెస్ నేతల విమర్శలకు ఎక్స్ పోస్టులో సున్నితంగా చురకలంటించారు. శశిథరూర్ పనామా పర్యటన బృందానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా పనమాలో ఆయన ఉగ్రవాదం గురించి విలేకరులతో మాట్లాడుతూ.. 'గతంలో ఉగ్రదాడులను భారత్ భరిస్తూ వచ్చింది. కానీ ఇటీవలి కాలంలో దెబ్బకు దెబ్బ తీస్తోంది. ఉరీ (2016), పుల్వామా, పహల్గాం ఇలా వరుస దాడుల అనంతరం.. భారత్ పాకిస్థాన్‌లోకి వెళ్లి మరీ వారి స్థావరాలను ధ్వంసం చేశామని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత ఉదిత్‌రాజ్ విమర్శించారు. 2016లో ప్రధాని మోడీ సారథ్యంలో తొలిసారి భారత సైన్యం పాక్‌లోకి చొచ్చుకుపోయిందని శశిథరూర్ చెప్పారని ఆయన విమర్శించారు. శశిథరూర్ బిజెపి సూపర్ అధికార ప్రతినిధిగా నియమించాలని ఉదిత్ వ్యంగ్యంగా అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే తాజాగా శశిథరూర్ స్పందించారు.

## ట్రంప్ వైఖరి పట్ల ప్రధాని మౌనం వీడరా?



న్యూఢిల్లీ : ట్రంప్ వైఖరి పట్ల మౌనాన్ని వీడరా అని కాంగ్రెస్ ప్రధాని మోడీని ప్రశ్నించింది. ఆర్థిక విధానాలపై విమర్శనాత్మక చర్చలకు బదులుగా ప్రధాని మోడీ ప్రశంసలను ఇష్టపడుతున్నారని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ జైరాం రమేష్ గురువారం మండిపడ్డారు. మన ప్రధాని సుంకాల గురించి వినడానికి ఇష్టపడరు. ఆయన తారీఫ్ (ప్రశంసలు) మాత్రమే వినాలనుకుంటున్నారని అన్నారు. అందుకే ప్రధాని మౌనంగా ఉన్నారని అన్నారు. అనేక అంతర్జాతీయ వేదికలపై భారత్ పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఘనతను ట్రంప్ తీసుకుంటున్నా.. ప్రధాని మాత్రం మౌనంగా ఉండటాన్ని ఎంచుకుంటున్నారని అన్నారు. అధ్యక్షులు టంప్ అమెరికా, సౌదీ అరేబియా, ఖతార్‌లలో 11 రోజుల్లో 8 సార్లు భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విమరణ తన వల్ల జరిగిందని ప్రకటించారని అన్నారు. సుంకాలను ప్రయోగించాను మరియు కాల్పుల విరమణతో అంతర్జాతీయ వాణిజ్యం పెరుగుతుందని ఇరు దేశాలకు చెప్పానని అన్నారు.

## నాజోలికి వస్తే బాగుండదు.. బిఆర్ఎస్ కు కవిత వార్నింగ్



**హైదరాబాద్, :** ఇంటి ఆడబిడ్డపై పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడిస్తారా? అంటూ పరోక్షంగా మాజీ మంత్రి కెటిఆర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నానని.. కానీ, కెసిఆర్ వద్దని వాదించారని చెప్పారు. లీకువీరులను పట్టుకోమంటే.. గ్రీకువీరులు దండెత్తారుని.. తన జోలికి వస్తే బాగుండదని వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ అని కవిత అన్నారు. 2013లో కాంగ్రెస్‌తో మాట్లాడానని.. అప్పటి నుంచి ఇప్పటివరకు మళ్లీ మాట్లాడలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం తనకు లేదని తెలిపారు. "కెసిఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారు. కెసిఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదు. పార్టీ సోషల్ మీడియాలో నన్ను టార్గెట్ చేశారు. నా లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందే.కెసిఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు. ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను, హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున నేను చేస్తున్నా. పార్టీలో కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు. బిఆర్ఎస్‌లో కెసిఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించను" అని కవిత పేర్కొన్నారు.

## కవిత ఏం మాట్లాడిందో తెలీదు: సబితా



హైదరాబాద్: కవిత ఏం మాట్లాడిందో తనకు తెలీదని.. ఆమె వ్యాఖ్యలపై పార్టీ స్పందిస్తుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. విద్యను ఈ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. గత పదేళ్లలో విద్యకు కేసీఆర్ ఏం చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వ్యతిరేకించడం లేదు. విధాన పరమైన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నాం. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రూ.80 కోట్లని ఒకసారి.. మరోసారి 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అన్నారు. ఇప్పుడేమో రూ. 200 కోట్లకు ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం అంటున్నారు. ఇలా ఎందుకు అంచనాలు పెంచుతున్నారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి ఎంత ఖర్చు పెడుతున్నారో చెప్పండి" అంటూ సబితా ప్రశ్నించారు. ఏడాది కాలంగా విద్యలో ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నారు?. ఎన్ని నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రణాళిక ఏంటో ప్రభుత్వం స్పష్టం చేయాలి. పెండింగ్ 8 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించండి. భవనాలు మాత్రమే కడితే సరిపోదు. సిలబస్‌లో ఏం మార్పు తెస్తున్నారు. ఆ స్కూళ్లలో ఎవరికి అడ్మిషన్స్ ఇస్తారు. సైనిక్, నవోదయ, మోడల్, మన ఊరూ-మన బడి, మండల స్థాయి స్కూళ్లను ఏం చేస్తారో ప్రభుత్వం చెప్పాలి. ..మా హయంలో ఉద్యోగాలే ఇవ్వలేదనీ రేవంత్ మాట్లాడుతున్నాడు. ఏడాదికి మీరు ఇస్తామన్న ఉద్యోగాలు ఇచ్చారా?. కుల వృత్తులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే బర్లు, గొర్లు పంచారు. రెసిడెన్షియల్ స్కూల్లో పిల్లలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు." అంటూ సబితా మండిపడ్డారు.

# పాశ్చాత్య దేశాల 'ప్రాయశ్చిత్తం'



గాజాలో కళ్లముందు 19 నెలలుగా మారణహోమం సాగుతున్నా గుడ్లప్పగించి చూసిన పాశ్చాత్య దేశాలు ఇప్పటికి తెలివి తెచ్చుకున్నాయి. ఇజ్రాయెల్ సాగిస్తున్న ఊచకోత 'నైతికంగా సమర్థించ లేనిది, పూర్తిగా అసమతౌల్యమైనద'ంటూ కొత్త రాగం అందుకున్నాయి. మొదట బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు ఇజ్రాయెల్ తీరును వ్యతిరేకిస్తూ ప్రకటన చేయగా, కాస్త ఆలస్యంగా అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఈయూ), జర్మనీ శ్రుతి కలపడం కొత్త పరిణామం. ఇన్నాళ్ల పాపానికిది ప్రాయశ్చిత్తం అనుకోవచ్చా? అనుమానమే. గాజాలో ఏణ్ణర్థం నుంచి అదే పనిగా బాంబుల వర్షం కురి పిస్తూ వేలాదిమంది ప్రజలనూ... వారికి తిండి నీళ్లూ ఇచ్చేందుకూ, చికిత్స అందించేందుకూ వచ్చినవారిని సైతం హతమారుస్తుంటే ఈ దేశాల్లో ఎవరికీ నోరు పెగల్లేదు. ఇప్పటికీ వాటి వైఖరి పెద్దగా మారినట్టు కాదు. ఎందుకంటే... ఊచకోత సమర్థనీయం కాదంటూనే ఆత్మరక్షణ చేసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉన్నదని ఎప్పటిలా మర్కట తర్కానికి దిగుతున్నాయి. 2023 అక్టోబర్ 7న పాలస్తీనాపై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు ప్రారంభించింది మొదలు పాశ్చాత్య దేశాలు ఈ వాదనే చేస్తున్నాయి. హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి 1,200 మంది ఇజ్రాయెల్ పౌరుల్ని కాల్చిచంపి, 251 మందిని అపహరించుకు వెళ్లినప్పటి నుంచీ ఇజ్రాయెల్ ప్రతీకారం మొదలైంది. ఆత్మరక్షణ చేసుకునే హక్కు ప్రతి దేశానికీ వుంటుంది. కానీ దానికుండే పరిమితి మాటే మిటి? ఎన్ని నెలలపాటు బాంబుల వర్షం కురిపిస్తే... ఎన్ని వేలమందిని చంపితే ఆత్మరక్షణ చేకూరు తుంది? 2,000 పౌండ్ల (907 కిలోల) బంకర్ బస్టర్ బాంబులు ఒక చిన్న ప్రాంతమైన గాజాపై ప్రయోగిస్తుంటే, ఆ దాడుల్లో వేలాదిమంది అమాయక పౌరులూ, ముఖ్యంగా పిల్లలూ, స్త్రీలూ చని పోతుంటే ఎవరూ మాట్లాడలేదు. ఇజ్రాయెల్ దళాలు మూడు నెలలుగా గాజాను పూర్తిగా దిగ్బంధించి అక్కడికి అంతర్జాతీయ సహాయ బృందాలు అడుగుపెట్టకుండా పహారా కాస్తున్నాయి. తామే ఆ సాయాన్ని అందిస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. అదెంత బూటకమో తరచూ మీడియాలో వస్తున్న కథనాలే చెబుతున్నాయి. రోజుల తరబడి ఆహారం, మంచినీరూ లభించక వేలాదిమంది మృత్యుముఖంలో వున్నారని ఆ కథనాలు వివరిస్తున్నాయి. ఆకలికి తాళలేక వాహ నాల వెంబడి పరుగులు తీస్తున్నవారిని కూడా నిర్దాక్షిణ్యంగా కాల్చిచంపిన ఉదంతాలు వెలుగులో కొచ్చాయి. చివరకు అమెరికా-ఇజ్రాయెల్ సహాయ బృందాలను పర్యవేక్షించే చీఫ్ జేక్ ఉడ్ ఆ బాధ్య తల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ బృందాల సాయమంతా కూడా ఇజ్రాయెల్ అధీనంలోని దక్షిణ గాజాలో నాలుగు శిబిరాల ద్వారా మాత్రమే అందుతోంది. సాయం కావాల్సిన వాళ్లు కిలోమీటర్ల దూరం నడిచిపోవాల్సి వస్తోంది. ఉత్తర గాజాకు ఆ మాత్రం సాయం కూడా లేదు. నదురూ బెదురూ లేకుండా ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండపై సంపన్న రాజ్యాలు ఇప్పుడే ఎందుకు మాట్లాడుతున్నాయి? ఒక నెత్తుటి హెూమానికి తాము మౌన సాక్షులుగా మిగిలిపోయా మన్న నింద పడకూడదని, తమ చేతులు కూడా నెత్తుట తడిశాయని చరిత్రలో నమోదు కారాదని అవి తహతహలాడుతున్నాయి. ఈ దేశాలన్నీ ఇజ్రాయెల్‌కు ఎడాపెడా సైనిక సామగ్రి తరలించినవే. కోట్లాది డాలర్లు కుమ్మరించినవే. భద్రతా మండలిలో దాన్ని సమర్థించినవే. ఇప్పుడు బ్రిటన్ ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధిస్తామని ప్రకటించింది. కొనసాగుతున్న వాణిజ్య చర్చలను నిలుపుదల చేసింది. పాలస్తీనా ఏర్పాటు అంశంపై వచ్చే నెలలో సౌదీ అరేబియాతో కలిసి సదస్సు నిర్వహించ నున్నట్టు ఫ్రాన్స్ ప్రకటించింది. ఇవి నిజానికి కంటి తుడుపు చర్యలు. కానీ ఈమాత్రం చర్యలు కూడా సమ్మతం కాదంటోంది ఇజ్రాయెల్. బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు పరోక్షంగా హమాస్ బలపడేందుకు దోహదపడుతున్నాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఆరోపించారు. ఇప్పటికి 594 రోజులుగా ఏకపక్షంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న నరమేధానికి ఇంతవరకూ 61,700 మంది మరణించగా, అందులో 20,000 మంది పసివాళ్లని అంచనా వేస్తున్నారు. శిథిలాల కింద కన్నుమూసిన వారెందరో ఇంకా తెలియలేదు. వేలాదిమంది పిల్లలు అనాథలుగా మిగిలిపోగా, మరిన్ని వేలమంది పిల్లలు కాళ్లూ చేతులూ పోగొట్టుకుని వైద్యసాయం సక్రమంగా అందక రోదిస్తున్నారు. ఈ మారణహెూమానికి ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. రోజుల తరబడి ధర్నాలు సాగాయి. పాశ్చాత్య దేశాల్లో పాలస్తీనా ప్రధాన చర్చనీయాంశమైంది. కానీ ఇవేవీ ఇజ్రాయెల్‌నుగానీ, దానికి అండగా వుంటున్న సంపన్న రాజ్యాల పోకడలనుగానీ మార్చలేకపోయాయి. ఇజ్రాయెల్ వాణిజ్యంలో మూడోవంతు వాటా యూరప్ దేశాలదే. ఆ దేశాలు తల్చుకుంటే, చిత్త శుద్ధితో ఆంక్షలు అమలు చేస్తే ఇజ్రాయెల్ మనుగడ ఇబ్బందుల్లో పడుతుంది. మొదటి నుంచీ అండగా ఉంటున్న అమెరికా ఆ దేశాలతో చేతులు కలిపితే దాని పరిస్థితి మరింత దిగజారుతుంది. కనీసం అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు ఆదేశాలను పాటిస్తే ఇజ్రాయెల్‌కు ఊపిరాడదు. కానీ అవి నిజంగా అంత పని చేస్తాయా? అసలు ఇజ్రాయెల్‌లోనే నెతన్యాహూపై తీవ్ర వ్యతిరేకత బయల్దేరింది. ఇప్పుడు ఆయన్ను సమర్థించేవారు 25 శాతం మించరని చెబుతున్నారు. ఇజ్రాయెల్‌ను ఏమాత్రం తక్కువ చేసినా అది ఇరాన్‌కు బలం చేకూరుస్తుందన్న భయం పాశ్చాత్య దేశాలకుంది. ఆ దేశాల్లో రెండో ప్రపంచ యుద్ధానంతర రాజకీయాలన్నీ ఇజ్రాయెల్‌తో ముడిపడి వున్నాయి. దాన్ని తెంచుకోవటమంటే ఒక కొత్త ఒరవడికి తెరతీయడమే. అంత సాహసం చేయలేక కంటితుడుపు చర్యలు ప్రకటించాయి. కానీ ఇప్పటికే సమయం మించిందని ఆ దేశాలు గ్రహిస్తే మంచిది.

# నకిలీ సీడ్.. అమ్మకాలు స్పీడ్



హైదరాబాద్: రాష్ట్రంలో నకిలీ పత్తి విత్తనాల దందా యథేచ్ఛగా సాగుతోంది. మాయమాటలతో రైతులను కొందరు వ్యాపారులు నిండా ముంచుతున్నారు. నకిలీ విత్తనాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేసి, అక్కడక్కడా అరెస్టులు చేస్తున్నప్పటికీ.. మోసాలు ఆగడం లేదు. ఓ వైపు నిషేధిత బీజీ-3 (బోల్‌గార్డ్-3) విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తూ.. దిగుబడి ఇవ్వటంలేదని తిరస్కరించిన విత్తనాలను లూజ్‌గా రైతులకు అంటగడుతున్నారు. నిషేధిత బీజీ-3 విత్తన కంపెనీలతోపాటు కొందరు దళారులు జిల్లాల్లో ఏజెంట్లను నియమించుకొని నకిలీ విత్తనాల దందా సాగిస్తున్నారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ముందుగానే ప్రవేశిస్తున్న నేపథ్యంలో రైతులు పత్తి సాగుకు సిద్ధమవుతున్నారు. ఇదే అదనుగా దళారులు నిషేధిత బీజీ-3, లూజ్ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారు.

### ఆదిలాబాద్, పాలమూరు జిల్లాలే తొలి టార్గెట్..

రాష్ట్రంలో వానకాలం సీజన్‌లో అత్యధికంగా పత్తి సాగు చేసేది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో. ఇక్కడ వానకాలం సీజన్‌లో 11 లక్షల ఎకరాల వరకు పత్తి సాగవుతుంది. 5 లక్షల ఎకరాలు, అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగయ్యే ఉమ్మడి జిల్లాల్లో మహబూబ్‌నగర్, నల్లగొండ, మెదక్, వరంగల్ ఉన్నాయి. సీజన్ ప్రారంభానికి ముందే దళారులు ఈ జిల్లాలపై దృష్టి పెట్టారు. ఇప్పటివరకు ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోనే సుమారు 5 టన్నుల నకిలీ విత్తనాలను అధికారులు పట్టుకున్నారు. నాలుగు రోజుల క్రితం కాగజ్‌నగర్‌లో రూ.60 లక్షల విలువైన 20 క్వింటాళ్ల బీజీ-3 విత్తనాలను పోలీసులు సీజ్ చేశారు. కొద్ది రోజుల క్రితం కర్ణాటక నుంచి మంచిర్యాల వెళు _న్న రూ.98.75 లక్షల విలువైన 3,750 కిలోల (3.7 టన్నులు) విత్తనాలను పట్టుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల, నాగర్‌కర్నూలు, గద్వాలలో కూడా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న దళారులు పోలీసులకు చిక్కారు.

### నిషేధం మాటున దర్జాగా విక్రయాలు

దేశంలో బీజీ-1, బీజీ-2 హైబ్రిడ్ విత్తనాలను మాత్రమే రైతులు సాగుచేయాలనే ఆంక్షలు ఉన్నాయి. భూసారం తీవ్రంగా దెబ్బ తినడంతోపాటు, వాతావరణ కాలుష్యానికి కారణమవుతుందన్న శాస్త్రవేత్తల సూచనల మేరకు దేశంలో బీజీ-3 రకాలను నిషేధించారు. అయితే వీటిని అక్రమంగా ఉత్పత్తి చేస్తున్న కొన్ని సంస్థలు.. ఏజెంట్ల ద్వారా నేరుగా రైతులకు సరఫరా చేస్తున్నాయి. బీజీ-2 సాగుచేస్తే విత్తనం నాటిన 60 రోజుల తర్వాత దోమ పోటు ఉంటుందని, బీజీ-3 అయితే పంట దిగుబడి పూర్తయ్యేంతవరకు దోమపోటు, తెగుళ్ల తాకిడి ఉండదని, దిగుబడి సైతం బీజీ-2 కంటే 30 శాతం ఎక్కువగా వస్తుందని రైతులను నమ్మిస్తున్నారు. దీంతో రైతులు వీటివైపు ఆకర్శితులవుతున్నారు. అనేక చోట్ల రైతులు బీజీ-2తో కలిపి బీజీ-3 విత్తనాలను సాగుచేస్తున్నారు. జీబీ-3 సాగును అధికారులు నియంత్రించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.


### బీజీ-2 హైబ్రిడ్ విత్తన పాకెట్ ధర రూ.901

బీజీ-2 పత్తి విత్తన ప్యాకెట్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గత సంవత్సరం 475 గ్రాముల ప్యాకెట్ ధర రూ.864 ఉండగా, తాజాగా రూ. 37 పెంచి రూ. 901గా నిర్ణయించింది. ఏ కంపెనీకి చెందిన హైబ్రిడ్ విత్తన ప్యాకెట్ అయినా రూ.901లకే రైతుకు విక్రయించాలి. ఈ నేపథ్యంలో లాభాల కోసం డీలర్లు దళారుల ద్వారా అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాల పేరుతో నిషేధిత బీజీ-3 లూజ్ విత్తనాలను కిలోకు రూ.2 వేల నుంచి రూ.3 వేలకు విక్రయిస్తున్నారు. అదే సమయంలో తగిన దిగుబడి సామర్థ్యం లేవని పక్కన బెట్టిన విత్తనాలను తీసుకొచ్చి బీజీ-3 విత్తనాలతో కలిపి విక్రయిస్తున్నట్లు పోలీసుల దాడుల్లో తేలింది.


### నాణ్యమైన బీజీ-2 విత్తనాలే నాటాలి: వ్యవసాయ శాఖ

రాష్ట్రంలో ఈసారి 50 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకోసం 45 వేల క్వింటాళ్ల బీజీ-2 హైబ్రిడ్ విత్తనాలు అవసరం. అయితే, ఈ సీజన్‌లో రాష్ట్రంలోని అన్ని పత్తి విత్తన కంపెనీల వద్ద కలిపి 1,34,268 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ తెలిపింది.

# మళ్లీ కరోనా కలకలం



మరోసారి కరోనా మహమ్మారి కలకలం సృష్టిస్తోంది. దేశంలో అంతకంతకూ పెరుగుతున్న కేసుల సంఖ్య సహజంగానే అందరిలోనూ ఆందోళన కలిగిస్తోంది. ఐదేళ్ల కిందట విశ్వమంతటా విస్తరించి, లక్షలాది ప్రాణాలను కబళించిన ఈ పెనువ్యాధి పేరు వింటే ఇప్పటికీ వెన్నులో వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 వైరస్‌కు బలైన వారి సంఖ్య 70 లక్షల పైచిలుకే. అంతటి ప్రాణాంతక వ్యాధి కోరలు సాచి వస్తోందంటే ఎవరికి మాత్రం భయం కలగదు? సింగపూర్, హాంకాంగ్ దేశాలలో మొదలైన ఈ వైరస్ వ్యాప్తి రెండు వారాలు గడిచేసరికి ఇండియా గడప దాటి లోపలకు ప్రవేశించింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పదుల సంఖ్యలో ఈ వైరస్ బారినపడినట్లు వార్తలు వినవస్తున్నాయి. ఒక్క కేరళలోనే 430 కేసులు బయటపడినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ఒక వైద్యుడికే కరోనా సోకినట్లు వచ్చిన వార్తలు కలవరం కలిగిస్తున్నాయి. ఇప్పటివరకూ వెయ్యికి పైగానే కేసులు వెలుగు చూసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ లెక్కగట్టింది. గతంలో మారణహెూమం సృష్టించిన ఒమిక్రాన్ వైరస్సే ఇప్పుడూ వ్యాపిస్తున్నా, దాని ఉప వేరియంట్లే ప్రధానంగా వ్యాప్తిలో ఉన్నాయని, వాటివల్ల ప్రమాద తీవ్రత అంతగా ఉండదనీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) డైరెక్టర్ జనరల్ స్వయంగా పేర్కొనడం ఉపశమనం కలిగించే విషయం. ఒకప్పుడు రెండు రోజుల్లోనే వైరస్‌ల సంఖ్య రెట్టింపు అయ్యేవి. కాగా ప్రస్తుతం వాటి వ్యాప్తిలోనూ, సంఖ్యలోనూ వేగం కనిపించడం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎల్ఎఫ్ 7, ఎన్ బి 1.8.1 అనే కొత్త వేరియంట్లు ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్నట్లు ఇండియన్ జెనోమ్ కన్సార్షియం గుర్తించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సైతం ఇప్పటివరకూ ఎలాంటి మార్గదర్శకాలూ విడుదల చేయకపోవడాన్ని బట్టి చూస్తే ఇప్పటి వైరస్ ప్రభావం అంతంత మాత్రమేనని స్పష్టమవుతోంది. వాతావరణ పరిస్థితులు, సామూహికంగా మసలడం, ప్రయాణాలు పెరగడం వంటివి కేసుల పెరుగుదలకు కారణం కావచ్చనేది వైద్యనిపుణుల అనుమానం. గతంలో కోవిడ్ ప్రబలినప్పుడు అంతా అయోమయ వాతావరణం నెలకొని ఉండేది. ఏ జబ్బో, ఎలా సోకిందో అర్థం కావడానికి చాలా రోజులు పట్టింది. కరోనా వైరస్‌ను గుర్తించేలోగానే ఒకరినుంచి ఒకరికి పాకి, ప్రపంచమంతటా విస్తరించి మానవాళిని చుట్టుముట్టి ప్రాణాలు బలితీసుకుంది.అకస్మాత్తుగా ఊడిపడిన ఈ వైరస్ భరతం పట్టే విధంగా వ్యాక్సిన్ రూపొందించేందుకూ చాలా రోజులే పట్టింది. కరోనా నేర్పిన గుణపాఠాలతో ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైద్య పరిశోధనా సంస్థలు సైతం చెట్టుకొకటి, పుట్టకొకటిగా పుట్టుకొస్తున్న ప్రాణాంతక వైరస్‌లపై అనుక్షణం ఒక కన్నువేసి ఉంచుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వ్యాపిస్తున్న కరోనా వైరస్ వల్ల అంతగా ప్రమాదం లేదంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థతోపాటు కేంద్ర ఆరోగ్య వైద్యశాఖ ఇస్తున్న భరోసాను విశ్వసించవచ్చు. అలాగే, ప్రస్తుతం కరోనా బారినపడినవారు రుచి, వాసన కోల్పోకపోవడం ఊరట కలిగించే విషయం. అలాగని ప్రాథమిక జాగ్రత్తలు పాటించకపోవడం ప్రాణాంతకంగా పరిణమించవచ్చు. వ్యక్తిగత శుభ్రత పాటించడం, ఒకరినుంచి ఒకరు కనీసం ఐదారు అడుగుల దూరం మసలడం, మాస్కు ధరించడం, వీలైనంత వరకూ సామూహిక ప్రయాణాలకు స్వస్తి చెప్పడం వంటి స్వీయ జాగ్రత్తలు పాటించడం అత్యవసరం. దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారికి, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికీ ఈ వైరస్ సోకే ప్రమాదం ఉందంటూ వైద్య నిపుణులు చేస్తున్న హెచ్చరికలు గమనార్హం. గొంతు నొప్పి, దగ్గు, అలసట, జ్వరం వంటి కరోనా ప్రాథమిక లక్షణాలు ఉన్నట్లు గమనిస్తే, వెంటనే వైద్యుల్ని సంప్రదించడం ఉత్తమం. నిర్లక్ష్యం చేస్తే పక్కనున్నవారికి కూడా వైరస్ సోకే ప్రమాదం ఉందన్న సంగతి విస్మరించరాదు. మరోవైపు ప్రభుత్వాలు సైతం కరోనా వైరస్ నివారణకు వినియోగించే మందులతో ఆస్పత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిపుష్టం చేయాలి. కీడెంచి మేలెంచమన్నట్లు ప్రస్తుతానికి బూస్టర్ డోస్‌లు అవసరం లేదని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ చెబుతున్నా, పరిస్థితి చేయి దాటితే వినియోగించేందుకు టీకాలను సిద్ధంగా ఉంచడం మేలు. గతంలో టీకాలు తీసుకోనివారిని గుర్తించి వారికి తక్షణం టీకాలు ఇప్పించేందుకు కార్యాచరణ ఆరంభించాలి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వ్యాధుల విజృంభణ పెరుగుతుందన్న వాస్తవాన్ని గమనంలో ఉంచుకుని, వైద్య ఆరోగ్య శాఖాధికారులు నడుం బిగించడం శ్రేయస్కరం.



## వక్రబుద్ధి కలిగిన వ్యక్తి.. ఎటువంటి ఉపశమనానికి అర్హత లేదు



న్యూఢిల్లీ : ఏడేళ్ల కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడిన వైద్యునిపై సుప్రీంకోర్టు గురువారం తీవ్రంగా మండిపడింది. మద్యం తాగిన అనంతరం మనిషి మృగంలా మారుతున్నాడని వ్యాఖ్యానించింది. వక్రబుద్ధి కలిగిన వ్యక్తి శిక్షను రద్దు చేయలేమని మండిపడింది. ట్రయల్ కోర్టు వైద్యుడిని దోషిగా నిర్ధారించిందని, ఎటువంటి ఉపశమనం కల్పించలేదని జడ్జీలు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులను నిలిపివేయాలని కోరుతూ కార్డియాలజిస్ట్ చేసిన విజ్ఞప్తిని స్వీకరించేందుకు ధర్మాసనం నిరాకరించింది. ''నీ సొంత కుమార్తె పట్ల ఇలా ప్రవర్తించకూడదు. ఆ చిన్నారి తండ్రికి వ్యతిరేకంగా సాక్ష్యం ఎందుకు చెబుతుంది. చిన్న అమ్మాయి అయినా క్రాస్ ఎగ్జామినేషన్ను తట్టుకుంది. ఇటువంటి పనులు చేసినందుకు ఎలాంటి ఉపశమనం లభించదు. వక్రబుద్ధి కలిగిన వ్యక్తికి ఎటువంటి సస్పెన్షన్కు అర్హత లేదు. తాగితే మృగంలా ప్రవర్తిస్తున్నారు. కానీ మనం ఈ విధంగా వ్యాఖ్యానించకూడదు '' అని ధర్మాసనం మౌఖికంగా పేర్కొంది. తాను వారణాసిలో ఉంటున్నానని, తన భర్త తన నుండి విడిపోయాడని, హల్ద్వానీలో నర్సింగ్ హోమ్ నడుపుతున్నాడని బాలిక తల్లి పేర్కొంది. 2018 మార్చి 23న తన కుమార్తెను హల్ద్వానీకి తీసుకువెళ్లాడని, మార్చి 30న తనకు ఫోన్ చేసి తిరిగి తీసుకువెళ్లమని చెప్పాడని తెలిపింది. అనంతరం బాలిక తన తండ్రి చెడ్డవాడని, బాడ్ టచ్ చేసినట్లు తల్లికి తెలిపింది. తన భర్త తమ కుమార్తెపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు కేసు నమోదు చేసింది

## అభిశంసన నిర్ణయాన్ని స్వాగతించిన అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్




న్యూఢిల్లీ : జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసనకు ఆమోదిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ స్వాగతించింది. ఇది న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచుతుందని తెలిపింది. జడ్జీలు అవినీతిపరులుగా మారితే, కోర్టులపై ప్రజలకు ఉన్న విశ్వాసం పోతుందని అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్ తివారీ గురువారం పేర్కొన్నారు. కోర్టుల ఉనికికి అవినీతిపరులపై చర్యలు తీసుకోవడం చాలా అవసరమని అన్నారు. ఇక్కడ ప్రశ్న జస్టిస్ యశ్వంత్ వర్మ కాదని, ప్రజల విశ్వాసం మరియు ప్రజాస్వామ్యని అన్నారు. న్యాయవ్యవస్థ విశ్వాసం కోల్పోతే, ప్రజాస్వామ్యం అంతమవుతుందని అన్నారు. ఈ అభిశంసనకు అనుకూలంగా ఓటు వేయాలని ప్రతిపక్షపార్టీలకు విజ్ఞప్తి చేసినట్లు తివారీ తెలిపారు. ఢిల్లీలోని జస్టిస్ వర్మ అధికారిక బంగ్లాలో అగ్ని ప్రమాదం జరిగిన తర్వాత స్టోర్ రూమ్ నుండి గుట్టలుగా నగదు కట్టలు వెలుగుచూసిన సంగతి తెలిసిందే. 2025 మార్చి 22న అప్పటి సిజెఐ సంజీవ్ ఖన్నా ఈ అంశంపై దర్యాప్తు కోసం ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించారు. మార్చి 24న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీ హైకోర్టు జస్టిస్ వర్మను న్యాయపరమైన విధులన నుండి తొలగించింది. అనంతరం ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.

## ఆక్రమిత వెస్ట్బ్యాంక్లో 22 యూదు స్థావరాలను నిర్మిస్తాం



జెరూసలెం : ఆక్రమిత వెస్ట్బ్యాంక్లో 22 యూదు స్థావరాలను నిర్మిస్తామని ఇజ్రాయిల్ గురువారం ప్రకటించింది. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇప్పటికే నిర్మించిన స్థావరాలను కూడా చట్టబద్ధం చేస్తామని తెలిపింది. '' ఈ నిర్ణయం ' యూదయ మరియు సమారియా'పై మా పట్టును బలపరుస్తుంది'' అని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి ఇజ్రాయిలె కాట్జ్ పేర్కొన్నారు. వెస్ట్బ్యాంక్ మరోపేరును ప్రస్తావించారు. ''ఇజ్రాయిల్ భూమిలో మా చారిత్రక హక్కును నిలుపుకుంటుంది మరియు పాలస్తీనా ఉగ్రవాదాన్ని అణచివేయడానికి ప్రతిస్పందనగా ఉంటుంది'' అని అన్నారు. ఇది ఇజ్రాయిల్కు ప్రమాదం కలిగించే పాలస్తీనా రాజ్య స్థాపనను నిరోధించే వ్యూహాత్మక చర్య అని కూడా అన్నారు. ఇజ్రాయిల్ ఇప్పటికే ఆక్రమిత వెస్ట్బ్యాంక్లో 100కిపైగా స్థావరాలను నిర్మించింది. వీటిలో సుమారు 5,00,000 మంది నివసిస్తున్నారు. కొండ శిఖరంపై చిన్న పాటి స్థావరాల నుండి అపార్ట్మెంట్ బ్లాక్లు, షాపింగ్ మాల్స్, ఫ్యాక్టరీలు మరియు పబ్లిక్ పార్క్లతో పూర్తిగా అభివృద్ధి చెందిన కమ్యూనిటీల వరకు ఉన్నాయి. వెస్ట్బ్యాంక్లో 30 లక్షల మంది పాలస్తీనియన్లు నివసిస్తున్నారు. వారు ఇజ్రాయిల్ సైనిక పాలనలో ఉండగా, పాశ్చాత్య దేశాల మద్దతుగల పాలస్తీనియన్ అథారిటీ జనాభా కేంద్రాలను నిర్వహిస్తుంది. ఇక్కడి స్థిరనివాసులకు ఇజ్రాయిల్ పౌరసత్వం ఉంది. ఇజ్రాయిల్ ఇటీవల స్థిరనివాస నిర్మాణాలను వేగవంతం చేసింది.

## జూన్ 2న ఇస్తాంబుల్లో రెండవ రౌండ్ చర్చలు : రష్యా



మాస్కో : ఇస్తాంబుల్లో జూన్2న ఉక్రెయిన్తో రెండవ రౌండ్ శాంతి చర్చలను రష్యా ప్రతిపాదించిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ పేర్కొన్నారు. ఉక్రెయిన్తో తదుపరి రౌండ్ చర్చలు వాటికన్ లేదా జెనీవా వేదికగా జరగవచ్చని వార్తలు వెలువడిన నేపథ్యంలో రష్యా నుండి ఈ ప్రకటన వెలువడింది. పుతిన్ సహాయకులు వ్లాదిమిర్ మెడిన్స్కీ నేతృత్వంలోని రష్యా ప్రతినిధి బృందం మెమోరాండంను జూన్ 2న ఇస్తాంబుల్లో ఉక్రెయిన్కు అందించడానికి సిద్ధంగా ఉందని లావ్రోవ్ పేర్కొన్నట్లు స్థానిక మీడియా తెలిపింది. ఉద్రిక్తతలకు మూల కారణాలను అధిగమించే అన్ని అంశాలపై తమ వైఖరిని వివరిస్తూ రష్యా ఈ మెమోరాండంను అభివృద్ధి చేసిందని, వ్లాదిమిర్ మెడిన్స్కీ నేతృత్వంలోని తమ ప్రతినిధి బృందం వచ్చే సోమవారం ఇస్తాంబుల్లో జరిగే రెండవ రౌండ్ ప్రత్యక్ష చర్చల సందర్భంగా ఉక్రెయిన్ ప్రతినిధి బృందానికి అందించేందుకు మరియు అవసరమైన వివరణలను అందించడానికి సిద్ధంగా ఉందని లావ్రోవ్ పేర్కొన్నారు. రెండుగంటలకంటే తక్కువ సమయం పాటు జరిగిన మొదటి రౌండ్ చర్చల్లో, రష్యా బృందం ఇరువైపుల నుండి వెయ్యిమంది యుద్ధ ఖైదీలను మార్పిడి చేసుకునేందుకు, కాల్పుల విరమణ కోసం డిమాండ్లతో కూడిన మెమోరాండంను సిద్ధం చేయడానికి అంగీకరించాయి.

# నేతల మాటలు.. రగిలిన మంటలు



బాధ్యతాయుతమైన వ్యక్తులు మాట్లాడే మాటలు, వ్యవహార శైలి సమాజంలో సామాన్య ప్రజానీకానికి ఆదర్శంగా ఉండాలి. రాజ్యాంగబద్ధమైన పదవులలో ఉన్న ఎంఎల్ఎలు, ఎంపిలు, మంత్రులు జాతి గౌరవాన్ని, దేశ సమగ్రతను పెంపొందించే విధం గా మాట్లాడాలి. దురదృష్టవశాత్తు నేడు దేశంలో ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష రోజుకురోజుకూ దిగజారిపోతోంది. జాతి ఐక్యతకు పాటుపడుతామని ప్రమాణం చేసిన వారే జాతి సమగ్రతకు హాని కలిగించేలా మాట్లాడుతున్నారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని సైనికుల త్యాగాలను, సామర్థ్యాన్ని కీర్తిస్తూ వారికి అండగా ఉండాల్సిన రాజకీయ నాయకత్వం సైనికులను అవమానకరపు మాటలతో వేధిస్తోంది. కులాలను, మతాలను సైన్యానికి ఆపాదిస్తూ దిగజారుడు మాటలతో దేశపరువును మంటగలుపుతున్నారు. వారానికో ఎపిసోడ్ మాదిరిగా ప్రజా ప్రతినిధులు చేస్తోన్న అడ్డగోలు, రోత వ్యాఖ్యలతో ప్రజలు దిగ్భ్రాంతికి లోనవుతున్నారు. సైన్యాధికారిణి కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా నిసిగ్గుగా చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశప్రతిష్టను దిగజార్చాయి. ఆపరేషన్ సిందూర్కు సంబంధించి మీడియాకు వివరాలు అందించిన కల్నల్ సోఫియా ఖురేషికి మతాన్ని ఆపాదిస్తూ ఉగ్రవాదుల సోదరిగా వర్ణించి దేశగౌరవానికి తలవంపులు తెచ్చాడు. మంత్రి విద్వేషపు మాటలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించింది. చివరకు ఆ రాష్ట్ర హైకోర్టు మంత్రి వ్యాఖ్యలను సుమోటాగా తీసుకుని కేసు పెట్టమని ఆజ్ఞాపించటంతో అతని నోటిదూల తీవ్రత తెలుస్తోంది. హైకోర్టు కేసు నుంచి విముక్తి కోసం విజయ్ షా సుప్రీం కోర్టు మెట్లెక్కితే క్షమాపణలు చెప్పమని ఆజ్ఞాపించింది. విజయ్ షా క్షమాపణ చెప్పిన విధానాన్ని కూడా సుప్రీం కోర్టు ఆక్షేపించింది. మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పడానికి అభ్యంతరం ఏంటని నిలదీసింది. ముగ్గురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయమని మధ్యప్రదేశ్ డిజిపిని ఆదేశించడంతో సిట్ ఏర్పాటు కాబడి మంత్రి వ్యాఖ్యలపై దర్యాప్తు చేస్తోంది. మంత్రి నోటి దురుసుతనంపై దేశంలోని వివిధ వర్గాల ప్రజలు, మేధావులు నిరసనను వ్యక్తం చేసినప్పటికీ మధ్యప్రదేశ్ ప్రభుత్వం అతనిని మంత్రివర్గం నుంచి తప్పించే ప్రయత్నం చేయలేదు. సుప్రీం కోర్టు ఈ వ్యవహారంలో పలు దఫాలుగా విజయ్ షా వ్యాఖ్యలపై అసహనాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసినప్పటికీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం అతనిపై ఏ చర్యా తీసుకోకపోవడం దేశప్రజలను కలవరపెడుతోంది. ఉత్తరప్రదేశ్ సమాజ్వాదీ పార్టీ నాయకుడు మాజీ ఎంపి రామ్ గోపాల్ యాదవ్ బిజెపి నాయకులకు తానేమి తక్కువ కాదన్నట్లు అవాకులు, చవాకులు పేలాడు. సైనికాధికారులకు కులం, మతం అంటగడుతూ విద్వేషాన్ని రాజేశాడు. కల్నల్ సోఫియా ఖురేషిని మత ప్రాతిపదికపై బిజెపి మంత్రి విమర్శలు చేశాడని తను పనికిమాలిన వ్యాఖ్యలు చేశాడు. కల్నల్ సోఫియా ఖురేషి తోపాటు మీడియా బ్రీఫింగ్లో పాల్గొన్న వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, వైమానిక దాడులను వివరించిన ఎయిర్ మార్షల్ ఎకె భారతి కులాలను ఎంచి అనుచితంగా మాట్లాడాడు. రాజకీయ నాయకులు ఓటు బ్యాంకును స్థిరం చేసుకోవడానికి దేశంలో కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడం పరిపాటి. దేశ రక్షణకోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి పనిచేసే సైనికుల మధ్య కులాల అడ్డుగోడలు కట్టడం సరైంది కాదనే ఇంగిత జ్ఞానం కూడా అతనికి లేకపోయింది. రేయింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా సరిహద్దులో కాపలాకాస్తున్న సైన్యానికి కులాల, మతాల ముసుగు తొడగడంతో పొరుగు దేశాల ముందు దేశం పరువు మసకబారింది. మధ్యప్రదేశ్ మంత్రి మాట్లాడిన మాటల మంటలు చల్లారక ముందే ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా ప్రజలపై, సైన్యంపై విషం చిమ్మాడు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు ప్రజలు, సైన్యం ప్రధాని మోడీ కాళ్లకు మొక్కాలని అవమానించే రీతిలో మాట్లాడాడు. వాస్తవానికి ఇతరులకు గౌరవ మర్యాదలు ఇవ్వడంలో మోడీ ఎప్పుడు ముందుంటారు. ప్రధాని తనను కలవడానికి వచ్చే ప్రతిభావంతుల కాళ్లకు నమస్కారం చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. మోడీకి ఇటువంటి నేపథ్యం ఉన్న పరిస్థితులలో దేశ ప్రజలు, సైన్యం ప్రధాని కాళ్లు మొక్కాలని ఉప ముఖ్యమంత్రి చెప్పడంలో ఔచిత్యం ఏమిటో తెలియడం లేదు. సైనికులు తమ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి తెలియజేసినందుకు కాళ్లు మొక్కాల్సి ఉండేనా? సైన్యం ధైర్యసాహసాలతో ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం చేసి పాకిస్తాన్ను కాళ్ళబేరానికి తీసుకొచ్చినందుకు సాగిలపడాలా? ప్రధానమంత్రి తీసుకునే నిర్ణయానికి ప్రజలు, ప్రతిపక్షాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా నిలబడినందుకా? మొదలగు ప్రశ్నలకు కమలనాథుల నుంచి సమాధానం ఆశించడం వృథా ప్రయాసే అవుతుంది. దేశవ్యాప్తంగ ఓ వైపు పాకిస్తాన్ కుతంత్రాలను ప్రపంచానికి చాటిచెప్పేందుకు దౌత్యప్రచారానికి కమిటీలను నియమిస్తున్న కేంద్ర ప్రభుత్వం, మరోవైపు దేశంలోపల సైన్యంపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న తమ నాయకులను అదుపులో పెట్టలేకపోవడం విస్మయం కలిగిస్తోంది. దేశంలో పహల్గాం ఉగ్రదాడి, అనంతరం జరిగిన ఆపరేషన్ సిందూర్ పరిస్థితులపై బిజెపి నాయకులు మాట్లాడే మాటలకు అడ్డూ అదుపు లేకుండాపోతోంది. తాజాగా హర్యానా బిజెపి రాజ్యసభ సభ్యుడు రామచందర్ జంగ్రా ఉగ్రదాడిలో భర్తల ప్రాణాలు కోల్పోయిన మహిళలపై నోరు పారేసుకున్నాడు. భర్తలను కోల్పోయిన మహిళలకు స్ఫూర్తి, వీరోచిత లక్షణాలు లేవని ఉగ్రవాదులను వేడుకునే బదులు తిరగబడాల్సిందని నాలుకకు పని చెప్పాడు. విచక్షణా రహితంగా కాల్పులు జరుపుతున్న ఉగ్రమూకలపై నిస్సహాయులైన మహిళలు ఏ రకంగా పోరాటం చేస్తారో అతని మేధస్సుకే తెలియాలి. గతంలో జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను దేశభక్తుడిగా పార్లమెంటు సాక్షిగా బిజెపి ఎంపి ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ కీర్తించింది. రూ. 100 కోసం రైతు చట్టాల వ్యతిరేక నిరసన దీక్షలో మహిళా రైతులు కూర్చున్నారని ఎంపి కంగనా రనౌత్ ఎగతాళి చేసింది. జాతిపితపై, రైతులపై చేసిన విషపూరిత వ్యాఖ్యలకు గాను ప్రజ్ఞా సింగ్ ఠాకూర్, కంగనా రనౌత్ పై బిజెపి ఆనాడే కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు, సైనికులు, వితంతువులపై అవమానకర, విద్వేష మాటలు వచ్చి ఉండేవి కావు. కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రధాన వార్తా స్రవంతిలో ఉండటానికి ఆలోచన రహితంగా ఏదిపడితే అది మాట్లాడటం, తరువాత క్షమాపణలు చెప్పటం, వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని బుకాయించటం అలవాటైపోయింది. ఢిల్లీలో జరిగిన ఎన్డిఎ పాలిత రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీ సిఎంల మీటింగ్లో కీలకమైన అంశాలపై మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, నోరు జారొద్దని సుతి మెత్తగా మోడీ చేసిన హెచ్చరిక ఏమాత్రం పని చేస్తుందో వేచి చూడాలి. దేశఐక్యత, సంస్కృతి సంప్రదాయాలు, గౌరవ మర్యాదలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పే బిజెపి తమ నాయకులు ఇష్టాను రీతిగా మాట్లాడే మాటలను అదుపు చేయనట్లయితే ప్రజల విశ్వాసాన్ని కోల్పోక తప్పదు.

# ఆశలు.. ఆకాంక్షలు..



కాలచక్రం గిర్రున తిరుగుతోంది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం.. ఆ సందర్భంగా ఆందోళనలు.. డిసెంబరు 9న ప్రకటన, ఆ తర్వాత శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు, అనంతరం పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం ఇవన్నీ మన కండ్ల ముందు జరిగిన సంఘటనలే. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి అప్పుడే 11 ఏండ్లు పూర్తయ్యాయి. జూన్ 2న 12వ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహించుకోబో తున్నాం. ఈ క్రమంలో నిజంగా ఆనాటి ప్రజల ఆశలు.. ఆకాంక్షలు నెరవేరాయా? ఏ ఉద్దేశంతోనైతే ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుకున్నారో, పాలకులు ఆ ఉద్దేశా లను, కోరికలను తీర్చగలిగారా? అంటే నిర్మొహ మాటంగా 'లేదు.. కాదు' అనే సమాధానమే వస్తోంది. గత బీఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో 'మేం చెప్పినవి చేశాం.. చెప్పనవి కూడా చేశాం' అంటూ ఆనాటి పాల కులు గొప్పలు చెప్పుకున్నారు. తాము మ్యానిఫెస్టోలో పెట్ట ని అంశాలను కూడా అమలు చేశామంటూ వారు జబ్బలు చరుచుకున్నారు. కానీ దీర్ఘకాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీలు, ఇతర పేదలకు అత్యంత ఆవశ్యకమైన మూడెకరాల భూమి, కేజీ టూ పీజీ ఉచిత విద్య తదితరాలను వదిలేశారు. భూమి అనేది వ్యక్తి ఆత్మగౌరవానికి, ఆర్థిక స్వావలంబనకు ప్రతీక. కానీ కీలకమైన ఈ హామీని అటకెక్కించిన కేసీఆర్ సర్కారు కార్పొరేట్లకు మాత్రం కారు చౌకగా భూములను అప్పగించింది. తెలంగాణ వస్తే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వ్యవస్థే ఉండబోదంటూ చెప్పిన బీఆర్ఎస్ ఆ తర్వాత ఆ వ్యవస్థను రద్దు చేయటం కాదుగదా, కనీసం ఆయా కార్మికులు ధర్నా చేసుకునే వీల్లేకుండా ధర్నా చౌక్నే ఎత్తేసింది. ప్రభుత్వంపై ఒక్కపైసా భారం పడకపోయినా కనీస వేతనాల జీవోలను సవరించేందుకు కేసీఆర్ సర్కారు ఇష్టపడలేదు. తెలంగాణలో ఆది నుంచీ కౌలు రైతుల సంఖ్య ఎక్కువ. అందుకే ఇక్కడ కౌల్దారీ చట్టం కూడా వచ్చింది. ఈ వాస్తవాన్ని విస్మరించిన గులాబీ బాస్ 'ప్రభుత్వానికి అసలు కౌలు రైతులతో ఎలాంటి సంబంధమూ లేదు' అంటూ శాసనసభ సాక్షిగా బల్లగుద్ది మరీ చెప్పారు. అంతేకాదు 'రైతు బంధు ఇస్తున్నాం గదా? ఇంక పంట నష్టపరిహారమేంది?' అంటూ ఆయన ఆగ్రహోదగ్రుడయ్యారు. పోడు రైతుల గోడును ఆ సారు ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. కారు పార్టీ, ఆ ప్రభుత్వం సంగతిని పదేండ్లపాటు చూసి విసిగి వేసారిన తెలంగాణ ప్రజానీకం ఒక్కసారి అవకాశమిచ్చి చూద్దామనే ఉద్దేశంతో హస్తం పార్టీకి అధికారాన్ని అప్పగించారు. అయితే 'నమ్మి నానబోస్తే పుచ్చి పురుగులైనట్టు' గంతకు తగ్గ బొంతలాగా నేటి కాంగ్రెస్ సర్కారు పరిస్థితి తయారైంది. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ 'ఆర్థిక పరిస్థితి' పేరుతో ఇప్పటిదాకా నెట్టుకొచ్చింది. ఆసరా పింఛన్ల పెంపు, రైతు బంధు (భరోసా) ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.7,500కు పెంపు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం, మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం నెలకు రూ.2,500 సాయం, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు, పెండ్లయిన ఆడ పిల్లలకు తులం బంగారం లాంటి పథకాలను అమల్జేస్తామని చెప్పిన సీఎం రేవంత్ ఇప్పుడు 'నన్ను కోసినా, ఇంతకు మించి ఏం చేయలేను' అంటూ ఒకింత కాడి కింద పడేసినట్టుగా మాట్లాడటం విడ్డూరంగానే కాదు, వింతగానూ ఉంది. ఇప్పటి వరకూ రాష్ట్రాన్నేలిన ఏ ముఖ్యమంత్రి కేవలం ఏడాదిన్నర కాలంలో ఇంతలా నిరాశా, నిస్పృహలకు గురికాలేదనే రాజకీయ వ్యాఖ్యానాలు వినబడుతున్నాయి. బహుశా ఇలాంటి కామెంట్ల నుంచి తప్పించుకునేందుకే కాబోలు 'మిస్ వరల్డ్' పోటీలంటూ ప్రభుత్వం కొంగొత్త రాగం అందుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకూ ఏ ఒక్క ప్రభుత్వం ఇలాంటి ఈవెంట్లను భుజానేసుకున్నది లేదు. కాకపోతే ఏదో ఒక నగరంలో ఆ ఈవెంట్ను నిర్వహించుకోవటానికి అనుమ తులివ్వటం తప్ప, తానే దగ్గరుండి, ఖర్చు భరించి చేసింది లేదు. అది ఒక్క తెలంగాణకే 'సాధ్యమైంద'నే వ్యంగ్యాస్త్రాల ను అనేకమంది ఇప్పుడు విసురుతున్నారు. ఈ విషయంలో 'అనుకున్న దొక్కటీ, అయినది ఒక్కటి' అంటూ రాష్ట్ర ప్రభుత్వం పాడుకోవటం తప్ప చేసేదేమీ లేదు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమంలో కీలక నినాదా లైన నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో గత బీఆర్ఎస్ మాదిరిగానే నేటి కాంగ్రెస్ వ్యవహరి స్తోంది తప్ప కొత్తదనమేమీ లేదనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. నీళ్ల విషయంలో కేసీఆర్ సర్కార్ ఆర్భాటంగా కట్టిన కాళేశ్వరానికి అవినీతి మరకలు అంటటంతోపాటు పిల్లర్ల కుంగుబాట నేది ఆ పార్టీ అధినేత మెడకు చుట్టుకుంది. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఒక్క ఎకరాకూ అదనంగా నీరివ్వలేదని నీటిపారుదల నిపుణులు చెబుతున్నారు. ఇక రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రంపై కేసీఆర్ యుద్ధం ప్రకటిం చిందీ లేదు, రేవంత్ కాలు దువ్విందీ లేదు. నియా మకాలకు సంబంధించి అటు గులాబీ ప్రభుత్వం, ఇటు హస్తం సర్కార్ రెండూ జాబ్ క్యాలెండర్ను అటకెక్కించాయి. పదేండ్ల తన ఏలు బడిలో కేసీఆర్ అడపాదడపా కొన్ని నియామకాలు చేపట్టినట్టు వ్యవహరించి, మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత వాటికి నియామక పత్రాలు ఇస్తామని చెప్పి, అభాసుపాలయ్యారు. ఆ తర్వాత వచ్చిన రేవంత్.. 2024 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ను ప్రకటించి, ఇప్పటివరకూ అమలు చేయలేదు. మరి ప్రజల ఆశలు.. ఆకాంక్షలు నెరవేరినట్టా? నెరవేరనట్టా?

# వెండితెర వివాదం!



తెలుగు సినిమా పరిశ్రమలో గతంలో ఎన్నడూ లేని పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అనేక సంక్షోభ సమయాల్లో ప్రభుత్వంతో కలిసి అడుగులేసి రాష్ట్ర ప్రజానీకానికి అండగా నిలిచిన చరిత్ర తెలుగు సినిమాది! ప్రభత్వాల్లోని పెద్దలు కూడా సినీ పరిశ్రమకు వచ్చిన కష్టాన్ని తమదిగా భావించి పరిష్కరించడానికి కృషి చేసేవారు. పరస్పరం వ్యక్తమైన ఆ సౌహార్ధత, స్నేహ భావాల వల్లే చెన్నై (ఒకప్పటి మద్రాసు) నుండి తెలుగు పరిశ్రమ భాగ్యనగరానికి తరలిరాగలిగింది. లేకుంటే ఇప్పటికీ తెలుగు పరిశ్రమకు తమిళనాడే కేరాఫ్ అడ్రస్గా ఉండేది! కానీ, పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణితో సాగే ఆ బంధాలు ఇప్పుడు మాయమవుతున్నాయి. వెండితెర రాజకీయ రంగును పులుముకుంటోంది. రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' చిత్రం విడుదలకు సిద్ధమైన సమయంలోనే థియేటర్ల బంద్ అంశం తెరమీదకు రావడం, దానికి పవన్కల్యాణ్ తీవ్రంగా స్పందించడంతో వివాదం ఒక్కసారిగా భగ్గుమంది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రభుత్వ, సినీ ప్రముఖుల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. నిజానికి ఇది ఇప్పటికిప్పుడు ముందుకొచ్చిన అంశం కాకపోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి సినిమా సమస్యల పరిష్కారం కోసం తన నివాసానికి వచ్చిన సినీ ప్రముఖులు చిరంజీవి తదితరులకు సరైన మర్యాద ఇవ్వలేదంటూ వివాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. సినిమా రంగానికి చెందిన వారు కొందరు టిడిపితో మరికొందరు వైసిపితో సన్నిహితంగా ఉండటంతో ఈ వివాదం గత ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా కూడా మారింది. మెగాస్టార్గా గుర్తింపు పొందిన చిరంజీవికి, ఆయన బంధువు సినీ ప్రముఖులు అల్లు అరవింద్ కుటుంబాల్లో నెలకొన్న వివాదాలు కూడా ప్రస్తావనకు వచ్చాయి. బంద్ ప్రకటనలో కుట్ర ఉందని, దాని వెనుక ఉన్న వారిని వెలికితీయాలని పవన్కల్యాణ్ అనడం వెనుక ఈ కోణం కూడా ఉండవచ్చు. అనంతరం అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు వివరణలిచ్చారు. తాజా వివాదంలో థియేటర్ల నిర్వహణ, టికెట్ ధరల నియంత్రణ, ప్రభుత్వ సహకారం, తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. పరిశ్రమలో ఉన్న కొందరు నిర్మాతలు, పంపిణీదారులు వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశమైంది. పవన్ కల్యాణ్ స్వయంగా సినిమా హాళ్లలో సౌకర్యాలు, తినుబండారాల ధరలు వంటి అంశాలను ప్రస్తావించారు. నిర్మాతలు తమ సినిమాలకు ఖర్చు పెరిగిందని టిక్కెట్ ధరలు పెంచాలని కోరుతున్నారు. పలుకుబడి ఉన్న వారు ప్రభుత్వ పెద్దలను కలిసి వ్యవహారాలను చక్కబెట్టుకుంటే, ఆ పని చేయలేని చిన్న నిర్మాతలు చిక్కిపోతున్నారు. అధికారులూ, నిర్మాతలూ టికెట్ ధరల కోసం కోర్టు మెట్లెక్కాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొత్త ఫిల్మ్ పాలసీ తెస్తామంటూ చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఎనిమిదేళ్లుగా చిన్న సినిమాలకు సబ్సిడీలు విడుదల కావడం లేదు. నంది అవార్డులు నిలిచిపోయాయి. స్టూడియోల అభివృద్ధి ఒక కలగా మారింది. హైదరాబాద్లో వందల కోట్ల పెట్టుబడులతో సినిమాలు తీస్తుంటే, మన రాష్ట్రంలో విజయవాడ, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో కనీస మౌలిక వసతులే లేవు. షూటింగ్ లైసెన్స్లకు కూడా ఒక విధానం లేదు. ఆధునిక వసతులతో టెక్నికల్ యూనిట్లు, సౌండ్ స్టూడియోల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. ఇవేవీ లేకుండా రాష్ట్రంలో సినిమా పరిశ్రమ ఎలా అభివృద్ధి చెందుతుంది? హైదరాబాద్ నుండి ఇక్కడకు ఎందుకు తరలి వస్తుంది? ఇక మల్టీప్లెక్స్లల్లో చిన్న వాటర్ బాటిల్, పాప్కార్న్, సమోసా ధరలు సగటు ప్రేక్షకులకు చుక్కలు చూపిస్తున్నాయి. టిక్కెట్ల ధరలు కూడా భారీగా పెరిగాయి. వీటి కారణంగానే చాలా కుటుంబాలు సినిమాలకు వెళ్లడం మానుకుంటున్నాయి. సినిమా పరిశ్రమ కళకళలాడాలంటే ప్రజలు థియేటర్లకు వెళ్లాలి. అది జరగాలంటే, టిక్కెట్ల ధరలు పెంచడం వంటి తాత్కాలిక చర్యలు ప్రజల జేబుకే చిల్లుపెడతాయి. కక్ష సాధింపు చర్యలు, బెదిరింపులు పరిష్కారం కావు. తెలుగుదేశం, జనసేన పార్టీల వ్యవస్థాపకులు సినీ రంగం నుండి వచ్చినవారే. తమ మూలాలను మరచిపోకుండా, సమన్వయంతో పరస్పర చర్చల ప్రాతిపదికన సినిమా సంక్షోభాన్ని ప్రభుత్వమే పరిష్కరించాలి. అంతిమంగా సామాన్య ప్రజలకు చౌకగా వినోదం అందుబాటులో ఉండాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com